Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, జూన్ 14, 2025



## అగ్రిగోల్డ్ బాధితులకు ఊరట

హైదరాబాద్: అగ్రిగోల్డ్ బాధితులకు డిపాజిట్లను తిరిగి చెల్లిస్తోంది ఈడీ. కర్నాటక, తెలంగాణ, ఏపీ, ఒడిశాలలో అగ్రిగోల్డ్ బాదితులు ఉన్నారు. గత కొన్నేళ్లుగా అగ్రిగోల్డ్ బాధితులు పోరాటం చేస్తూనే ఉన్నారు. సుమారు 19 లక్షల మంది మోసపోయినట్లు ఈడీ గుర్తించింది. ఈ స్కామ్ లో ఇప్పటికే 33 మందిపై చార్జ్‌షీట్ దాఖలు చేసిన ఈడీ.. వారి ఆస్తులను అటాచ్ చేసి బాధితులకు డిపాజిట్లు చెల్లిస్తోంది.

# ప్రతి విద్యార్థికీ నాణ్యమైన విద్య



- పిల్లలకు భాషాపరిజ్ఞానంతోపాటు నైపుణ్యాలు నేర్పించాలి
- అన్ని పాఠశాల్లో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండాలి
- ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు
- ప్రారంభం ప్రతి లే అవుట్‌లో పాఠశాలకు స్థలం కేటాయించాలి
- డేస్కాలర్స్‌కూ గురుకుల సదుపాయాలు కల్పించే అంశంపై అధ్యయనం చేయాలి
- విద్యాశాఖ సమీక్షాసమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం అని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలని ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శి క్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్య యమైనా వెనుకాడేది లేదని సిఎం స్పష్టం చేశా రు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలు ఉన్న గ్రామీణ, పట్టణ ప్రాం తాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రా రంభిస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలు పు నః ప్రారంభమైన నేపథ్యంలో ఐసిసిసిలో విద్యాశాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సిఎం సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్తులో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని సిఎం అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో

(మిగతా 2వ పేజీలో)

### ఇంజనీరింగ్ ఫీజుల పెంపు వాయిదా!

- ప్రైవేటు కాలేజీల జమా ఖర్చులపై నివేదిక ఇవ్వాలన్న సీఎం
- టాస్క్ ఫోర్స్ తనిఖీల్లోతేలిందేమిటి అంటూ ప్రశ్న.. అధ్యయనం తర్వాత చూద్దామని వ్యాఖ్య
- విద్యాశాఖ ఉన్నత అధికారులతో సమీక్ష
- గురుకులాలకు తాళాలు, అధికారుల తీరుపై ఆగ్రహం!



# బ్లాక్‌బాక్స్ లభ్యం

- బిజె మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై పడిన బ్లాక్‌బాక్స్‌ను గుర్తించిన అధికారులు
- స్వాధీనం చేసుకొని విశ్లేషిస్తున్న దర్యాప్తు బృందం
- ప్రమాద ఘటన విచారణలో ఇదే కీలకం
- ప్రమాద స్థలిని పరిశీలించిన ప్రధాని నరేంద్ర మోడీ మృత్యుంజయుడిని పరామర్శించిన ప్రధాని
- సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం
- బోయింగ్ విమానాల్లో భద్రతా తనిఖీలకు డిజిసిఎ ఆదేశం
- డ్రీమ్‌లైనర్‌శ్రేణి విమానాలకు ఇక విరామం?
- కొనసాగుతున్న డిఎన్ఎ పరీక్షలు
- గుర్తింపు తరువాత ఆరుగురి భౌతిక కాయాల అప్పగింత

అహ్మదాబాద్ : ఘోర ప్రమాదపు బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం బ్లాక్‌బాక్స్ లభ్యమైంది. ప్రమాద కారణాలను తెలుసుకునేందుకు ఈ బ్లాక్‌బాక్స్ అత్యంత కీ లకం అవుతుంది. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బ యలుదేరిన కొద్ది నిమిషాలకే పతనం అయిన ఈ వి మానం బ్లాక్‌బాక్స్ ఇప్పుడు ఇక్కడ తాను ఢీకొన్న భ వనంపై కప్పు నుంచి లభ్యం అయిన విషయాన్ని అధికారులు శుక్రవారం వెల్లడించారు. దీనితో విమాన ప్ర మాదంపై దర్యాప్తు మరింత వేగవంతం అవుతుంది. అనుకోని దుర్ఘటనలు విమానాల్లో సంభవించినప్పుడు లోపల అంతిమక్షణాలలో పరిస్థితిని ఈ బ్లాక్‌బాక్స్ రి కార్డు చేస్తుంది. పేలుళ్ల, పగుళ్ల నుంచి భద్రంగా ఈ పె ట్టె నిర్మితం అయి ఉంటుంది. విమానపు తోక వద్ద ఈ బ్లాక్‌బాక్స్‌ను కనుగొన్నారు. విమాన ప్రమాదాల ద ర్యాప్తు సంస్థ (ఎఎఐబి) బృందం తనిఖీలలో ఈ బ్లాక్‌బాక్స్‌ను రెసిడెన్స్ డాక్టర్ల హాస్టల్ బిల్డింగ్‌పై

(మిగతా 2వ పేజీలో)

## స్థానిక సమరంపై పది రోజుల్లో స్పష్టత



- తొలుత సర్పంచ్ ఎన్నికలు..
- ఆతరువాతే ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలు
- పార్టీశ్రేణులు సిద్ధంగా ఉండాలి
- కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ 3.64% పెంపు

- 2023 జనవరి 1 నుంచి వర్తింపు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- 30.03 శాతానికి చేరిన మొత్తం డీఏ



## 25లోగా రైతు భరోసా

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





# ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

- విమానాలతో విరుచుకుపడిన ఇజ్రాయెల్ అణ్వాయుధాలు,
- సైనిక స్థావరాలే లక్ష్యం ఇరాన్ ఆర్మీ చీఫ్ మొహ్మద్
- బఘేరీ, రెవల్యూషనరీ గార్డ్ చీఫ్ హుస్సేనీ సలామీ సహా
- పలువురు సైనిక ఉన్నతాధికారుల హతం ఆరుగురు
- అణుశాస్త్రవేత్తలు మరణించినట్లు ఇరాన్ అంగీకారం
- నటంజ్‌లోని ఇరాన్ అణుశుద్ధి కేంద్రం ధ్వంసం
- 100 డ్రోన్లతో ఇరాన్ ప్రతిదాడి తిప్పికొట్టిన టెల్‌అవీవ్
- ఇరాన్ అణు గుండెలపై దాడి చేశామని నెతన్యాహు ప్రకటన
- ఇజ్రాయెల్‌కు కఠిన శిక్ష తప్పదని ఖమేనీ హెచ్చరిక

వాషింగ్టన్: పశ్చిమాసియాలో మళ్లీ రగులుతోంది. ఇరాన్ అణ్వాయుధ స్థావరా లు, న్యూక్లియర్ శుద్ధి కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా శుక్రవారంనాడు ఇజ్రాయెల్ దాడులకు తెగపడింది. అణుశక్తి కేంద్రాలపై ముందుగా దాడు లు చేసింది. దీంతో చిరకాల ప్రత్యర్థుల మధ్య పూర్తి స్థాయి యుద్ధం జరుగుతుందనే భయాందోళనలు హెచ్చాయి. ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ ఆర్మీ చీఫ్ మొహమ్మద్ బాఘేరి, రెవల్యూషనరీ గార్డ్ కమాండర్ -ఇన్ చీఫ్ హుస్సేన్ సలామి మరణించారు. మ రికొందరు ఉన్నత సైనికాధికారులు, శాస్త్రవేత్తలు కూడా మరణించినట్లు సమాచారం. వారిలో ఖాత మ్ అల్ అన్‌బియా,హెడ్‌కార్టర్స్ చీఫ్ అలీ రషీద్, ఇరాన్ సుప్రీ లీడర్ సలహాదారు అలీ షంఖానీ ఉన్నట్లు

(మిగతా 2వ పేజీలో)

## కేటీఆర్‌కు మరోసారి

# ఏసీబీ నోటీసులు

### ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో జారీ

- సోమవారం విచారణకు హాజరు కావాలన్న అధికారులు
- వాస్తవానికి మే 28నే విచారణకు హాజరుకావాలని మే 26న నోటీసులు
- విదేశీ పర్యటనకు వెళ్లాల్సి ఉన్నందున తిరిగి వచ్చాక హాజరవుతానన్న కేటీఆర్
- ఫార్ములా-ఈ కార్ రేస్‌లో రూ. 54.89 కోట్లు దుర్వినియోగమైనట్లు ఏసీబీ కేసు
- ఇప్పటికే జనవరి 9న కేటీఆర్ స్టేట్‌మెంట్ నమోదు చేసిన దర్యాప్తు సంస్థ

హైదరాబాద్: ఫార్ములా-ఈ కార్ రేస్ కేసు దర్యాప్తులో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. సోమవారం ఉదయం 10 గంటలకు బంజారాహిల్స్‌లోని ఏసీబీ కేంద్ర కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు శుక్రవారం పంపిన నోటీసులో సూచించారు. ఈ కేసులో కేటీఆర్ ఏ-1గా ఉన్నారు. వాస్తవానికి మే 28నే తమ ఎదుట విచారణకు హాజరుకావాలంటూ కేటీఆర్‌కు మే 26న ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే విదేశీ పర్యటనకు వెళ్లాల్సి ఉన్నందున తిరిగి వచ్చాక హాజరవుతానని కేటీఆర్ సమాధానం ఇచ్చారు. దీంతో ఈ నెల 16న విచారణకు హాజరుకావాలంటూ ఏసీబీ అధికారులు తాజాగా మరోసారి నోటీసులు ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా-ఈ కార్ రేస్‌లో రూ. 54. 89 కోట్లు దుర్వినియోగం జరిగినట్లు

(మిగతా 2వ పేజీలో)



# ఇంజనీరింగ్ ఫీజుల పెంపు వాయిదా!

హైదరాబాద్: ఇంజనీరింగ్ ఫీజుల పెంపును వాయిదా వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రైవేటు కాలేజీల జమా ఖర్చుల ప్రతిపాదనలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అసలు ఇంజనీరింగ్ ఫీజులు పెంచాల్సిన అవసరం ఉందా? అని కూడా ఆయన అధికారులను ప్రశ్నించినట్టు తెలిసింది. శుక్రవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాలల నిర్వహణ, ఇంజనీరింగ్ కాలేజీల కౌన్సెలింగ్ షెడ్యూల్, టీచర్ల సమస్యలు, ప్రభుత్వ బడుల్లో ప్రవేశాల పెంపు, గురుకుల హాస్టళ్ల నిర్వహణ తదితర అంశాలపై చర్చ జరిగింది. ప్రధానంగా ఇంజనీరింగ్ ఫీజుల విషయమై సీఎం.. అధికారులను అనేక ప్రశ్నలు అడిగినట్టు తెలిసింది. అధికార వర్గాల సమాచారం ప్రకారం.. ప్రైవేటు కాలేజీలపై గతంలో వేసిన టాస్క్‌ఫోర్స్ నివేదికలోని అంశాలేంటి? అని నిలదీశారు. ఫ్యాకల్టీ లేకపోవడం, ఇష్టానుసారం సీట్లు పెంచుకోవడం, అడ్డగోలుగా ఫీజులు వసూలు చేయడం వంటి అంశాలపై టాస్క్ ఫోర్స్ తనిఖీల్లో తేలిందేంటని ప్రశ్నించారు. అయితే, అధికారులు ఇందుకు సంసిద్ధంగా లేకపోవడంతో సమాధానం చెప్పలేకపోయారు. దీంతో ముఖ్యమంత్రి వారిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'సమీక్షకు వచ్చేటప్పుడు కనీసం అవసరమైన నివేదికలతో రావద్దా?'అంటూ ప్రశ్నించారు. ఫీజులకు, ఇంజనీరింగ్ కౌన్సిలింగ్‌కు లింక్ పెట్టడం సరికాదు.. కాలేజీలపై పూర్తి అధ్యయనం చేసిన తర్వాతే ఫీజుల వ్యవహారం చూద్దాం అని అన్నారు.



### తాళాలపై తీవ్ర ఆగ్రహం..

అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకుల పాఠశాలలకు బిల్లులు విడుదల చేయలేదని యజమానులు తాళం వేయడంపై సీఎం సీరియస్‌గా స్పందించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఇంత జరుగుతుంటే కనీసం ప్రభుత్వం దృష్టికి ఎందుకు తేలేదని నిలదీశారు. విద్యాశాఖ అధికారులు పనిచేస్తున్నారా? లేదా? అనే అనుమానం కలుగుతోందంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. స్కూళ్ళు రీ ఓపెన్ అయిన తర్వాత ప్రభుత్వ స్కూళ్ళల్లో చేరిన విద్యార్థుల సంఖ్యను అధికారులు వివరించలేకపోవడం కూడా సీఎంను ఆగ్రహానికి గురి చేసింది. బడిబాట కార్యక్రమం ఎక్కడా సజావుగా సాగడం లేదని, టీచర్లు దీన్ని సీరియస్‌గా తీసుకోలేదని, ఉన్నతాధికారులు కూడా పట్టించుకోలేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. చాలాచోట్ల పుస్తకాలు, దుస్తులు అందడం లేదని విమర్శలు వస్తున్నా అధికారులు స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించినట్టు తెలిసింది. ప్రైవేటు జూనియర్ కాలేజీలు ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నాయని, నిబంధనలు ఏమాత్రం పాటించడం లేదని, దీనిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని అధికారులను ప్రశ్నించారు. దీనికి అధికారులు ఇచ్చిన వివరణపై కూడా సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. ప్రైవేటు స్కూళ్ళల్లో 25 శాతం ఉచిత సీట్లు ఇచ్చే అంశంపై కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని సీఎం ప్రస్తావించారు.

### కొత్తగా 571 పాఠశాలలు: సీఎం

ఇరవై మందికన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకుని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యాశాఖపై సీఎం శుక్రవారం నిర్వహించిన సమీక్షకు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని సూచించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్‌బాక్స్ లభ్యం




పడి ఉం డగా గుర్తించారు. దీనితో అధికారులలో టెన్షన్ తగ్గిం ది. ఈ బాక్స్ దొరికిన విషయాన్ని వెంటనే కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వశాఖ అధికారులకు ఎఎఐబి టీం నిర్వాహకులు తెలిపారు. ఈ పరిణామంతో ద ర్యాప్తు వేగిరపర్చేందుకు వీలేర్పడుతుందని ఆ తరువా త మంత్రి రామ్మోహన నాయుడు మీడియాకు తెలిపా రు. ఈ బ్లాక్‌బాక్స్‌ను ఫ్లెయిట్ డేటా రికార్డర్ అని వ్యవహరిస్తారు. ప్రమాదం తరువాత 28 గంటలకు దీనిని కనుగొన్నారు. బ్లాక్‌బాక్స్ రికవరి తరువాత దీనిని క్షు ణ్ణంగా సంబంధిత నిపుణులు తనిఖీ చేస్తారు. ఇం దులో రికార్డు అయిన విషయాలకు అనుగుణంగా దర్యాప్తు సాగుతుందని అధికారులు తెలిపారు. ఇప్పటికే ప్రమాద స్థలి వద్దకు గుజరాత్ ప్రభుత్వ ఆధీనంలో వివిధ విభాగాలలో పనిచేసే 40 మందికి పైగా ఉద్యోగులు ఇప్పుడు ఇక్కడ సహాయక చర్యలు సాగుతున్న వైమానిక శాఖ సిబ్బందికి తోడుగా వచ్చి నిలిచారు. పలు పనులలో పాల్గొంటున్నారు . ప్లేన్లలో భ ద్రపరిచే ఉండే బ్లాక్‌బాక్స్‌లలో రెండు ముఖ్య భా గాలు ఉంటాయి. ఒకటి ఫ్లెయిట్ డేటా రికార్డర్ ( ఎఫ్‌డిఆర్).రెండోది కాక్‌పిట్‌వాయిస్ రికార్డర్ (సివిఆర్ ). విపత్కర పరిస్థితుల మధ్య పైలట్ ఇతర విమాన సి బ్బంది సంభాషణ, వారు తెలిపిన వివరాలు ఇందులో నిక్షిప్తం అవుతాయి. ఇవి చెక్కుచెదరకుడా ఉంటాయి. ఎఫ్‌డిఆర్‌తో విమానంలో తలెత్తిన తుది క్షణపు సాంకేతిక సమస్యలు, సవరించుకోవడానికి వీల్లేని క్లిష్టతల విషయాలు పొందుపర్చి ఉంటాయి. ఇక ఇద్దరు పైలట్ల తుది మాటలు సివిఆర్‌లో నిక్షిప్తం అవుతాయి. ఇవి ప్రమాద కారణాల విశ్లేషణకు ఉపయోగపడుతాయని అధికారులు తెలిపారు. సాధారణంగా బ్లాక్‌బాక్స్‌ను ప్లేన్ చివరి భాగంలో అమర్చి ఉంచుతారు. విమానం ఎప్పుడూ దాని అబిముఖం వైపు కూలిపోతుంది. బ్లాక్‌బాక్స్ వెనుక వైపు ఉండటం , ఇది దుర్భేధ్యం కావడతో ఇందులో అన్ని విషయాలు పదిలపర్చుకుని ఉంటాయి. అత్యంత వేడిమి అంటే దాదాపు 1,100 సెంటీగ్రేడ్‌ల వేడిని కూడా తట్టుకుని ఇందులో సమాచారం కనీసం గంట వరకూ భద్రంగా ఉంటుంది. బ్లాక్‌బాక్స్ కాకుండా విమానంలో ఉండే డిజిటల్ వీడియో రికార్డర్ (డివిఆర్) కూడా దర్యాప్తునకు సహకరిస్తుంది. విమానంలోని పలు సిసికెమెరాలలో అంతిమ దశలలో నెలకొన్న పరిస్థితి ఈ పరికరంలో భద్రపర్చి ఉండేలా అమరికలు ఉంటాయి. కాక్‌పిట్, క్యాబిన్‌లలోని పరిణామాలను, పరిస్థితులను సరైన రీతిలో అంచనావేసేందుకు ఈ ఏర్పాటు దోహదం చేస్తుంది. దీనితో దర్యాప్తు క్రమంలో సంబంధిత దృశ్య రూప వీడియోలు ద్వారా పలు కీలక విషయాలు, ప్రత్యేకించి విమానంలో విపత్కర పరిస్థితుల్లో ఏమి జరిగింది? ఎందుకు జరిగింది? అనేది తేల్చుకోవడానికి వీలేర్పడుతుంది.

### పూర్తి స్థాయి దర్యాప్తుతోనే ప్రమాద కారణాల నిర్ధారణ : నిపుణులు

ఏదైనా విమాన ప్రమాదం జరిగినప్పుడు కారణాలు పూర్తి స్థాయి దర్యాప్తు క్రమంలో కానీ వెలుగులోకి రావని వైమానిక విషయాల నిపుణులు తెలిపారు. ముందుగా ప్రాథమిక స్థాయిలో కొన్ని కారణాలను విశ్లేషించుకోవడం జరుగుతుంది. అయితే సమగ్ర దర్యాప్తు తరువాతనే ఖచ్చిత రీతిలో ప్రమాద లోగుట్టును నిర్ధారించుకునేందుకు వీలవుతుంది. కారణాలు ఏమై ఉంటాయనేది వెంటనే చెప్పడం కష్టం అని, గగనతలంలో లేదా విమానంలో తలెత్తే పరిణామాలు పూర్తి స్థాయి దర్యాప్తు తరువాతనే నిర్ధారితం అవుతాయని వివరించారు. బుధవారం ప్రమాదానికి గురై, భారీ సంఖ్యలో ప్రాణ నష్టానికి దారితీసిన విమానం ఉదంతంపై నిపుణులు శుక్రవారం స్పందించారు. ఇక ఇప్పటి డ్రీమ్‌లైనర్ విమానం చరిత్ర పరిశీలిస్తే కొన్ని వివాదాస్పద అంశాలు ఉండవచ్చు. అయితే దీని సాంకేతిక అంశాలను విశ్లేషించుకుంటే ఇది విమానరంగ పరిశ్రమకు బాగా ఉపయోగపడిందనే చెప్పాలి. ఈ డ్రీమ్‌లైనర్ ఇటువంటి ప్రమాదానికి గురి కావడం ఇదే తొలిసారి అని ఎయిరిండియా మాజీ కార్యనిర్వాహకులు జితేంద్ర భార్గవ తెలిపారు. ఇప్పటి విమాన ప్రమాదానికి కారణాలు ఏమిటనేవి వెనువెంటనే చెప్పడం సశాస్త్రీయం అన్పించుకోదు. పక్షి ఢీ ఘటన జరిగిందా? లేక ఇంధన జ్వలన కారణమా అనేవి ఏవి కూడా నిర్ధారిత అంశాలు కావని ఆయన వెల్లడించారు. భారీ ప్రమాదంపై పలు ఊహాగానాలు నష్టాన్ని కల్గిస్తాయి. దర్యాప్తు విశ్వసనీయతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎయిర్‌లైన్ పరిశ్రమం వారు కానీ, మీడియా వారు కానీ ప్రమాదం కారణాలపై ఇప్పటికిప్పుడు ఎటువంటి అభిప్రాయాలకు రాకూడదు. పూర్తి స్థాయి దర్యాప్తు ముగిసే వరకూ వేచి ఉండటం మంచిదని సలహా ఇచ్చారు.

### బోయింగ్ డ్రీమ్‌లైనర్లకు స్థాయి తనిఖీలు.. వైమానిక నిఘా సంస్థ డిజిసిఎ ఆదేశాలు

బుధవారం డ్రీమ్‌లైనర్ విమానం ప్రమాదంతో ఇక ఈ శ్రేణి విమానాలన్నింటిని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తారు. తరువాతనే వీటిని విమానయానానికి పంపిస్తారు. వెంటనే ఈ ఎయిరిండియా బోయింగ్ 787 రకం డ్రీమ్‌లైనర్ విమానాలన్నింటిని సాంకేతికపరంగా పరిశీలించాల్సి ఉంటుందని ఏవియేషన్ నిఘా సంస్థ డిజిసిఎ శుక్రవారం ఆదేశాలు వెలువరించింది. ఇప్పుడు ఎయిరిండియా వద్ద 26 ఇటువంటి బోయింగ్ విమానాలు ఉన్నాయి. టాటా గ్రూప్ ఆధీనంలోకి ఎయిరిండియా ఇటీవలే వచ్చింది. క్రమేపీ పుంజుకొంటోన్న దశలోఈ విమాన దుర్ఘటన జరిగింది. ఎయిరిండియాకు తాజాగా ఆదేశాలు వెలువరించారు. విమానాలకు అదనపు నిర్వాహణ చర్యలు చేపట్టాలని తెలిపారు. జెన్‌క్స్ ఇంజిన్లతో ఉన్న బోయింగ్ 787 8, 7878 విమానాలు ఈ తనిఖీల పరిధిలోకి వస్తాయని వెల్లడైంది. ఈ తనిఖీలన్నింటిని డిజిసిఎ ప్రాంతాలయ కార్యాలయాల పరిధిలో అక్కడి అధికారుల పర్యవేక్షణలోనే నిర్వహిస్తారు.

# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శిస్తున్న కేటీఆర్



హైదరాబాద్: 'రేవంత్‌రెడ్డి గారూ.. ఓటుకు నోటు కేసులో మీరు..ఫార్ములా ఈ అంశంలో నేను.. ఇద్దరమూ ఏసీబీ విచారణను ఎదుర్కొంటున్నాం. న్యాయమూర్తి సమక్షంలో మనిద్దరం లై డిటెక్టర్ పరీక్ష ఎందుకు చేయించుకోకూడదు. ఈ పరీక్షను టెలివిజన్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తే అసలు దోషులు ఎవరో తెలంగాణ ప్రజలు నిర్ణయిస్తారు. నాతోపాటు లై డిటెక్టర్ పరీక్షకు హాజరయ్యే దమ్ముందా'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాలు చేశారు. శుక్రవారం 'ఎక్స్'లో కేటీఆర్ స్పందించారు. 'ప్రభుత్వం నడిపే చేవలేనప్పుడు ప్రజలతో సర్కస్ చేస్తూ వారి దృష్టిని మళ్లిస్తారు. కానీ కాంగ్రెస్ పార్టీతోపాటు దాని జోకర్ సీఎం చేసే హడావుడి మమ్మలను అడ్డుకోలేవు. సోమవారం ఉదయం 10 గంటలకు ఫార్ములా%-%ఈ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ఏసీబీ నుంచి పిలుపు వచ్చింది. చట్టానికి కట్టుబడిన పౌరుడిగా విచారణకు హాజరై ఏసీబీ అధికారులకు పూర్తిగా సహకరిస్తాను. నల్లటి బ్యాగ్ నిండా డబ్బుతో దొరికి పదేళ్లు పూర్తి చేసుకున్నదెవరో చెప్పగలరా. ఓ వైపు రాష్ట్రం దివాలా తీసిందని చెబుతున్న సీఎం రేవంత్.. పదే పదే విచారణలు, ప్రచారాలు పేరిట కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఎందుకు వృథా చేస్తున్నారు'అని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కూడా కుంటుపడిందని కేటీఆర్ 'ఎక్స్'లో విమర్శించారు. దీని పట్ల ప్రభుత్వానికి బాధ్యత లేదన్నారు. వానాకాలం సీజన్ మొదలవుతున్నా రైతుభరోసా అమలు విషయంలో ప్రభుత్వానికి ప్రణాళిక లేదని మండిపడ్డారు. పాఠశాలలు పునః ప్రారంభమైనా పాలకులు నిర్లక్ష్యం వీడటం లేదన్నారు. సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జనుగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కేటీఆర్ పరామర్శించాయురు. ఆయన త్వరగా కోలుకొని తిరిగి ప్రజాక్షేత్రంలో చురుగ్గా పాల్గొనాలని కేటీఆర్ ఆకాంక్షించారు. ఆస్పత్రికి వెళ్లిన వారిలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, తాతా మధు, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, సండ్ర వెంకటవీరయ్య ఉన్నారు.

# 25లోగా రైతు భరోసా

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

ఖమ్మం: రాష్ట్రంలోని రైతులకు ఈ నెల 25వ తేదీలోగా ఎకరాకు రూ.6 వేల చొప్పున రైతు భరోసా నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వచ్చేనెల చివరి వరకు రైతులకు సరిపడా ఎరువులు సిద్ధంగా ఉన్నాయని, మిగతావి ఆగస్టు తర్వాత వస్తాయని తెలిపారు. బోనస్ ప్రకటన తర్వాత రాష్ట్రంలో సన్న ధాన్యం సాగు పెరిగిందని చెప్పారు. ఇతర దేశాల్లో డిమాండ్ ఉన్న ఆరు రకాల వరి రాష్ట్రంలో సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆయిల్‌పామ్ రైతులకు టన్నుకు రూ.25 వేలు తగ్గకుండా కనీస మద్దతు ధర కోసం దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్రానికి లేఖలు పంపించి, త్వరలోనే ప్రధానమంత్రిని కలుస్తామని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామని, అందులో తాను కూడా ఉన్నానని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు చెపుతున్న మాటలన్నీ అబద్ధమని మంత్రి తుమ్మల అన్నారు. కేబినెట్ సబ్ కమిటీ వేయడానికి 15 రోజుల ముందుగానే మేడిగడ్డ బరాజ్ మంజూరైందని తెలిపారు.

# ప్రతి విద్యార్థికీ నాణ్యమైన విద్య

విద్యాశాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండిఎ, మున్సిపల్ లే అవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి న్నారు. ఎస్సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ..ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియేట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్దీకరించి ప్రతి పాఠశాలలో నిర్ధిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సిఎం అధికారులను ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కు ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సిఎం సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని అన్నారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, సిఎం కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, కళాశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

తెలుస్తోంది. ఈ మేరకు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ ప్రకటన చేశారు. వీరంతా ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్‌కు చెందిన రహస్య నేలమాళిగలో సమావేశం అవుతుండగా ఇజ్రాయెల్ దాడిచేసిన ట్లు సమాచారం. మరోవైపు ఇజ్రాయె ల్ దాడుల్లో ఇరాన్‌లోనే అతిపెద్ద న తాంజ్ యురేనియం శుద్ధి కేంద్రం పూర్తిగా దెబ్బతింది. ఇటీవల కాలం లో ఇరాన్‌కు వాటిల్లిన అతి పెద్ద నష్టం ఇది. ఇరా న్ కూడా ఇజ్రాయెల్ పై కొన్నిగంటలలోనే 100కు పైగా డ్రోన్ లతో ప్రతీకారదాడులు జరిపింది. అయితే వాటిని తిప్పికొడుతున్నట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. 1980వ దశకంలో ఇరాన్–ఇరాక్ యుద్ధం తర్వాత ఇరాన్ పై మరో దేశం చేసిన అతిపెద్ద దాడి ఇదే. ఇజ్రాయెల్ ప్రధానంగా అణుశక్తి కేంద్రాలు, క్షిపణుల స్థావరాలను దెబ్బతీసినట్లు ఆ సైన్యం ప్రకటించింది. ఇరాన్ పారా మిలిటరీ రెవల్యూషనరీ గార్డ్ నాయకుడు జనరల్ హుస్సేన్ సలామీ చనిపోయినట్లు ఇరాన్ కూడా ధ్రువీకరించింది. ఇజ్రాయెల్,– ఇరాన్ పరస్పర దాడులలో త మకు ఎలాంటి సంబంధం లేదని, ఎలాంటి పాత్ర కూడా లేదని అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ స్పష్టం చేశారు. అయితే ఈ వ్యవహారం తమకు పూర్తిగా తెలుసునని ఒప్పుకున్నారు.

### ఇరాన్‌లోని భారతీయులకు అడ్వైజరీ

'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులకు దిగడంతో ఇరాన్‌లో ఉన్న భారత పౌరులకు కేంద్ర ప్రభుత్వం ఎక్స్ ద్వారా అడ్వైజరీ విడుదల చేసింది. "ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో భారత పౌరులు, బారత సంతతి వ్యక్తులంతా అప్రమత్తం గా ఉండాలి. స్థానిక అధికారులు చెప్పే భద్రతా ప్ర మాణాలను పాటించండి. ఎప్పటికప్పుడు ఎంబసీల సోషల్ మీడియా ఖాతాలను అనుసరించి, తాజా సమాచారం తెలుసుకోండి. అనవసర ప్రయాణాలు చేయొద్దు. అత్యవసర పరిస్థితుల్లో సురక్షిత శిబిరాలకు చేరుకొనేందుకు సిద్ధంగా ఉండండి" అని అడ్వైజరీలో పేర్కొంది.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ 3.64% పెంపు

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు శుభవార్త తెలిపింది. ఉద్యోగుల డియర్నెస్ అలవెన్స్ (డీఏ)ను 3.64 శాతం పెంచింది. పెంచిన డీఏ 2023 జనవరి 1వ తేదీ నుంచి వర్తిస్తుందని ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా శుక్రవారం జారీచేసిన జీవోలు 78, 79లో పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ 26.39 శాతం ఇస్తుండగా.. తాజాగా పెంపుతో 30.03 శాతానికి చేరుతుంది. తాజాగా పెంచిన డీఏను జూన్ నెల వేతనంతో జూలైలో ఇస్తారు. 2023 జనవరి 1వ తేదీ నుంచి 2025 మే 31 వరకు ఇవ్వాల్సిన డీఏ బకాయిలను ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాల్లో జమచేస్తారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు డీఏ బకాయిలను 28 వాయిదాల్లో చెల్లిస్తారు. సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) ఉద్యోగులకు 10 శాతం డీఏ బకాయిలను ప్రాన్ ఖాతాల్లో జమచేస్తారు. మిగిలిన 90 శాతం బకాయిలను 28 వాయిదాల్లో జూన్ నెల వేతనంతో నెలవారీగా చెల్లిస్తామని ఉత్తర్వుల్లో వెల్లడించారు. 1 జూలై 2023 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏ అమలుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రత్యేకంగా ఆరు నెలల తర్వాత జారీ చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

# స్థానిక సమరంపై పది రోజుల్లో స్పష్టత

## తొలుత సర్పంచ్ ఎన్నికలు..
## కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క

కొత్తగూడ : రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలపై వారం, పది రోజుల్లో ఒక స్పష్టత వస్తుందని పంచాయతీరాజ్, గ్రా మీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ శ్రేణులంతా సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్‌లో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల అంతర్గత సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉమ్మడి కొత్తగూడ, గంగారం మండల్లాలో త్వరలో జరిగే సర్పం చ్, జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో మనమే గెలవాలనీ దిశా నిర్దేశం చేశారు. మొదటగా సర్పంచ్, ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు వెళ్ళే యోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల బదిలీలు కూడా జరుగుతున్నాయని అన్నారు. వారం రోజుల్లో రైతు భరోసా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు వచ్చే నాటికి మండల నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో ప్రభుత్వ పథకాల గురించి ప్రజల్లోకి తీసు కెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణ రెడ్డి, జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఫార్ములా–ఈ కార్ రేస్ నిర్వహణకు సంబంధించి నిబంధనలు అతిక్రమించి విదేశీ కంపెనీకి డబ్బులు పంపారన్నది ప్రధాన ఆరోపణ. ఈ కేసులో ఇప్పటికే జనవరి 9న కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. కేసులో ఏ–2గా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ%-%3గా ఉన్న హెచ్ఎండీఏ బోర్డు మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్‌రెడ్డిని సైతం ఇప్పటికే ఏసీబీ అధికారులు విచారించారు. జనవరి 8న అర్వింద్‌కుమార్‌ను, జనవరి 9న కేటీఆర్, 10న బీఎల్ఎన్‌రెడ్డిని, అదే నెల 18న గ్రీన్‌కో ఏస్ నెక్స్ట్‌జెన్ ఎండీ చలమలశెట్టి అనిల్‌కుమార్‌ను ఏసీబీ అధికారులు విచారించారు. వీరందరి స్టేట్‌మెంట్ల ఆధారంగా ఫార్ములా%-%ఈ ఆపరేషన్స్ సంస్థ ప్రతినిధులు, సీఈవోను జూమ్ మీటింగ్ ద్వారా వర్చువల్‌గా విచారించారు. తాజాగా కేటీఆర్‌ను ఏసీబీ ప్రశ్నిస్తుండడంతో ఈ కేసు దర్యాప్తు తుది దశకు చేరినట్టుగా తెలుస్తోంది. ఏసీబీ నోటీసులు జారీ చేసిన విషయాన్ని కేటీఆర్ సైతం ధ్రువీకరించారు. ఫార్ములా%-%ఈ రేసింగ్‌లో మరోసారి విచారణకు రావాలని కేటీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఖండించారు. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ నోటీసులు జారీ చేసిందని ఎక్స్ వేదికగా ఆమె ఆరోపించారు.

# విద్యతోనే ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చు..

# ప్రతిభకు పేదరికం అడ్డు కాదు

**ఉప్పల్ కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్ రెడ్డి**

**ప్రజా ప్రభుత్వంలో ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధన**

**ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేసిన ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ శ్రీరామ కాలనీ కచ్చిర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఏదైనా సాధించాలనుకుంటే అది చదువుతో మాత్రమే సాధ్యమవు తుందన్నారు. ఉప్పల్ లోని కుమ్మరి బస్తీ కచ్చిర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేసి మాట్లాడారు. అదేవిధంగా పాఠశాలకు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయులకు సహకరించిన తల్లిదండ్రులను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అభినందించారు.గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించి సర్వనాశనం చేసిందని ఈ సందర్భంగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు, దుస్తులను పాఠశాలకు చేరాయన్నారు.విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టిన ప్రత్యేక దృష్టికి నిదర్శనమన్నారు. ఉప్పల్ లో పేద విద్యార్థులకు భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా అందరి సహాయ సహకారాలతో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మౌలిక వసతులు అందుతున్నాయని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు భోజనం, విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పోటీతత్వం ఉంటుందని ప్రైవేటు బడులను ప్రైవేటు పాఠశాలల వైపు కన్నెత్తి చూడకుండా ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు రావాలని సూచించారు. మన ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలకు రూ. 2కోట్ల రూపాయలు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రావు,డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్ , ఈగ ఆంజనేయులు ముదిరాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి,సత్తి రెడ్డి, సోమ బలమని, ఉపోజి మధు చారి, ముదిగొండ రవి, అఫ్జల్,నవీన్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, వహీద్ ,హరి యాదవ్, వంశి గౌడ్, మరియు ఇతరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలోని ప్రవేశాలను నిరుపేద మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్ జూన్ 13(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట( శామీర్ పేట) కాలేజి 2025-26 సంవత్సరానికిగాను ప్రవేశాలకు సంబంధించిన కరపత్రం, గోడ పత్రికను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మహిళా విద్య దేశాభివృద్ధికి తోడ్పాటు నందిస్తుందని, మహిళా విద్యతో ఆ కుటుంబమే కాదు, ఆ ప్రాంతం, రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలు సాంఘిక సంక్షేమ హాస్టలలోని ప్రవేశాలను సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తును రూపొందించుకోవాలన్నారు.అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ మాట్లాడుతూ.... మా కళాశాలలో బిఎస్సీ- (బిజెడ్సీ, ఎంజెడ్సీ, ఎం.ఎస్.డి.ఎస్, ఎం.ఎస్.సీ.ఎస్, ఏఐఎంఎల్), బి.కాం (కంప్యూటర్స్, బిఏ) కోర్సులలో సీట్లు కలవని, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు ఈ కోర్సులకు అర్హులు. ఈనెల 23/06/2025 లోపు అభ్యర్థులు పదవ తరగతి మార్కుల మెమో, ఇంటర్ మార్కులు మెమో, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్ ( వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల వారు - రెండు లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతాల వారు లక్షా యాభై వేల రూపాయలకు మించకుండా), ఆధార్ కార్డు, ఇంటర్ టీసీ, ఎనిమిది పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కళాశాల శామీర్ పేటలోని సిద్దిపేట్ హైవే ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్ ఎదురుగా కలదు. కావున విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని, మరింత ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, అడ్మిషన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ స్రవంతి కలిశారు.



## మనబడి కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్టాత్మక

**గురుమూర్తి నగర్ పాఠశాలలో శ్రద్ధతో నిర్వహణ**

కుత్బుల్లాపూర్ జూన్ 13(వాయిస్ టుడే): మనబడి కార్యక్రమనీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మంగా తీసుకొని తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి సారి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ యొక్క చక్కటి కార్యక్రమం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు 127 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.శివ కుమార్ ఆధ్వర్యంలో గురుమూర్తి నగర్ పాఠశాలలో నిర్వహించారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను స్టూడెంట్స్ కూర్చోడానికి కార్పేట్ స్థాయి బెంచులు, ప్రైవేట్ పాఠశాల ఏ మాత్రం తక్కువ కాకుండా అన్ని మౌలిక సదుపాయాలు ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అందుబాటులోకి చేరడం జరిగింది .అదే విధంగా పాఠశాల కరస్పాండెంట్ చంద్రయ్య, నాగ వాణి ,రాఘవేంద్ర రెడ్డి పాఠశాల లో చదువుతున విద్యార్థులుకు త్రాగు నీటి గురించి మినరల్ వాటర్ ప్లాంట్ మరియు బోర్ వెల్ మరియు స్కూల్ షెడ్ గురించి మరియు పొద్దునే స్కూల్ ప్రేయర్ గురించి మైక్ సెట్ ఈ మౌలిక సదుపాయాలు గురించి కోలన్ హనుమంత్ రెడ్డి కరస్పాండెంట్ కీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది తక్షణమే స్పందించి వల కోరిక మేరకు సంబంధించిన అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత తొందరలో తక్షణమే అమలు చేయాలి అని ఆదేశించరు. బడిబాట కార్యక్రమంలో భాగంగా చేతుల మీదుగా చిన్నపిల్లలకు అక్షర అభ్యాసం చేయించి పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జయరాం డివిజన్ అధ్యక్షులు గణేష్, లాయక్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షులు డివిజన్ ఉస్మాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఎల్లయ్య, నయీమ్, గురుమూర్తి నగర్ సొసైటీ నుండి రాణి, హర్షద్, ఓంకార్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, భాస్కర్ చారి, వెంకటేష్, శ్యామ్ సుందర్, సల్మాన్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి రాణి, జానకి, భాగ్య, లక్ష్మి రెడ్డి, ఆరిఫ్, అప్సర్ పాల్గొన్నారు.



## ఘనంగా అమ్మవారి దేవాలయ వార్షికోత్సవాలు

శేరిలింగంపల్లి,జూన్ 13(వాయిస్ టుడే): మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.వార్షికోత్సవ వేడుకలకు సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాంబశివరావు, బృందరావు, సత్యం, అక్కరావు, రాములు యాదవ్, నర్సింహ, వెంకటేష్ ,ముక్తార్, వెంకటేష్, హరి కృష్ణ ,శ్రీజ రెడ్డి, శశిరేఖ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం



శేరిలింగంపల్లి,జూన్ 13 (వాయిస్ టుడే): హుడా కాలనీ లో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధి పనులకు బాలాజీ నిర్మాణం సంస్థ 50 వేల రూపాయలను విరాళంగా అందజేయడం అభినందనీయమని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు.బాలాజీ నిర్మాణ సంస్థ వారి నూతన నిర్మాణ ప్రాజెక్ట్ బ్రోచర్ ను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ విడుదల చేశారు. అనంతరం నిర్మాణ సంస్థ వారు హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధి పనులకు రూ 50 వేల రూపాయలను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు బాలాజీ నిర్మాణ సంస్థ సభ్యులు అందజేశారు.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ బాలాజీ సంస్థ నూతన నిర్మాణ ప్రాజెక్ట్ బ్రోచర్ ను విడుదల చేయడం చాలా సంతోషకరమైన విషయం అని, అదేవిధంగా బాలాజీ సంస్థ వారు హుడా కాలనీ లో గల శ్రీ ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధి పనులకు 50 వేల రూపాయలను విరాళంగా ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని, దేవాలయం అభివృద్ధి కి కృషి చేయాలని,వ్యాపార రంగాలు లాభార్జన తో పాటు సమాజం కు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం పట్ల బాలాజీ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కొండ విజయ్ కుమార్, డైరెక్టర్ సంతోష్ లింగంపల్లి లను పిఎసి చైర్మన్ గాంధీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మనోహర్ గౌడ్, రెడ్డి ప్రవీణ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి**

ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రగతి నగర్ లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్లో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొన్నారు. అనంతరం, కొత్తగా చేరిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, “ఎంతోమంది మేధావులు ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఉన్నత స్థానాలను అధిరోహించారు. ప్రభుత్వ పాఠశాలలను చిన్నగా చూడకుండా, ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుకుంటున్నాను. ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి. ఈ సంవత్సరం పదవ తరగతి, ఇంటర్, డిగ్రీల్లో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మధుసూదన్,ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ మెంబర్ అంబటి భాగ్యలక్ష్మి,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన స్నేహ మిత్ర డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- సైనిక్ పూరి లోని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో గత 17 సంవత్సరాల నుండి ప్రవేటు ట్రాన్స్పోర్ట్ ఆటో వ్యాన్లు నడుపుతున్నామని ఈ సంవత్సరం నుండి బస్సులలో వ్యాన్లలో పిల్లలను ఆటో,వ్యాన్ లో ఎక్కవద్దు అని మా బస్సు లోనే రావాలి అని స్కూల్ యాజమాన్యం ఒత్తిడి తెస్తున్నారని, మాకు బ్రతకడానికి వేరే దారి లేదని వారు ఎమ్మెల్యే కి వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ఆటో వ్యాన్ డ్రైవర్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు శ్రీ చైతన్య ఘనంగా స్వాగత సభ



హైదరాబాద్, జూన్ 13: (వాయిస్ టూ డే): వేసవి సెలవుల అనంతరం స్కూల్లు తిరిగి ప్రారంభమైన సందర్భంలో వినూత్నంగా శ్రీ చైతన్య బర్కత్పురా శాఖ యాజమాన్యం పిల్లలకు ఆత్మీయంగా ఘనంగా స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. రంగోలి అలంకరణలు, మిలమిల మెరిసే పలకలు, స్కూల్ గేట్ దగ్గర పూలతో అలంకరించబడిన ఆర్క్, విద్యార్థులకు ఒక పండుగ వాతావరణాన్ని అందించాయి. టీచర్లు అందరికి స్వీట్లు పంచుతూ, హృదయపూర్వకంగా వెల్కమ్ బ్యాక్ అని స్వాగతం పలికారు. శుభాకాంక్ష పతాకాలు పట్టుకొని చిన్న పిల్లలకు స్వాగతం పలికారు. విద్యార్థుల ఆనందోత్సహాలతో పాఠశాల కళాకళలాడింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులు కొత్త లక్ష్యాలను సాధించాలని, దిశ నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం నూర్ మహ్మద్ అలీ, ఆర్.ఐ మల్లికార్జున్ నాయుడు, అకడమిక్ కోఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్ , ప్రిన్సిపాల్ రుబీనా, అకడమిక్ డీన్ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వేసవి కాల ఉచిత శిక్షణ శిబిరం

**ఎస్ పి ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 11 ఏళ్లుగా ఉచిత శిక్షణ శిబిరం, వివిధ కోర్సులపై శిక్షణ ఏర్పాటుచేసిన .శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి**

కుత్బుల్లాపూర్ జూన్ 13(వాయిస్ టుడే): వేసవి కాలం సెలవుల్లో భాగంగా విద్యార్థుల యొక్క సమయం వృధా కాకుండా వారిలో నైపుణ్యాన్ని పెంచేందుకు ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతి ఏటా వేసవి కాలం ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహిస్తుంది. ఈ ఏటా గాజులరామారంలోని ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్ 11వ సంవత్సరం ఉచిత శిక్షణ శిబిరానికి వేదిక అయింది. ఇందులో భాగంగా లివిద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, అబాకస్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, చేతి వ్రాత, కంప్యూటర్, కర్ర సాములపై 120 మంది విద్యార్థులకు ఎస్పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ కోర్సులపై నైపుణ్యం కలిగిన వారిచే ప్రతిరోజు ఉచితంగా శిక్షణనిస్తూ విద్యార్థులకు చదువుతోపాటు ఇతర నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నరూ. గాజులరామారం ఎస్పీ ఆర్ గ్లోబల్ స్కూల్లో ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 1న వివిధ కోర్సులపై ప్రతీ యేట మాదిరిగానే ఈ సంవత్సరం ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహించారు.

## నేడు జరుగనున్న లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం

### జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (సెషన్స్ డివిజన్) కార్యదర్శి మొహమ్మద్ అబ్దుల్ జావిద్ పాషా



హైదరాబాద్ బీ జూన్ 13(వాయిస్ టుడే): హైదరాబాద్ నగరంలోని నాంపల్లి మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టులు, సికింద్రాబాద్ కోర్టులు, మనోరంజన్ కాంప్లెక్స్ లోని స్పెషల్ కోర్టులు, పురానీ హవేలీలోని ఇంటిగ్రేటెడ్ ఫ్యామిలీ కోర్టుల నందు 14 జూన్, శనివారం నాడు ఉదయం 10 గంటల నుండి జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (సెషన్స్ డివిజన్) కార్యదర్శి మొహమ్మద్ అబ్దుల్ జావిద్ పాషా తెలిపారు. ఈ లోకదాలత్ ద్వారా భార్య భర్తల మధ్యగల వివాహ సంబంధమైన వివాదములు, మనోవర్తి, విడాకులు, అత్తింటి వారి ఆరల్లో పిల్లల మనోవర్తి, చట్టరీత్యా రాజీకి అర్హమైన అన్ని రకాల క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ మొదలైన కేసులు ఇరుపక్షాల అంగీకారముతో పరిష్కరించబడతాయని తెలిపారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. పెండింగ్ కేసులను పరిష్కరించడానికి మొత్తం 30 బెంచ్ లను ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో బెంచ్ లో ఒక న్యాయ అధికారి, ఒక న్యాయవాది ఉంటారు. నాంపల్లి క్రిమినల్ కోర్టులో 14 బెంచ్ లను ఏర్పాటు చేశారు, సికింద్రాబాద్ కోర్టులో 7 బెంచ్ లు, మనోరంజన్ కాంప్లెక్స్ లోని ప్రత్యేక కోర్టులు మరియు పురాని హవేలీ లోని ఇంటిగ్రేటెడ్ ఫ్యామిలీ కోర్టులలో 9 బెంచ్ లను ఏర్పాటు చేశారు.




## హైకోర్టు నోటీసులు స్వాగతిస్తున్నాం...

### గద్దర్ అవార్డులు ఆపాలి: తెలంగాణ సినిమా వేదిక

సికింద్రాబాద్, జూన్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): హైకోర్టులో గద్దర్ అవార్డుల విషయం తేలేదాకా రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఆపాలని తెలంగాణ సినిమా వేదిక డిమాండ్ చేసింది. శుక్రవారం చిక్కడపల్లిలోని వేదిక రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గౌరవ అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, రాష్ట్ర కన్వీనర్ లారా, కో కన్వీనర్ మోహన్ బైరాగి మాట్లాడుతూ గద్దర్ అవార్డులను ఆంధ్ర సినిమాలకు ఇవ్వకుండా తెలంగాణ సినిమా రంగానికే ప్రభుత్వం ఇవ్వాలని కోరామన్నారు. కానీ ప్రభుత్వం ఆంధ్ర సినిమాలకే అవార్డులు ఇవ్వాలని డిసైడ్ అయిపోయిందని దీనితో హైకోర్టును ఆశ్రయించామని తెలిపారు. ఈ విషయంపై హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసి విచారణ ఆదేశించిందనీ, హైకోర్టు నోటీసులు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం నైతికత ఉన్నా హైకోర్టులో ఈ విషయం తేలేదాకా అవార్డులను ఆపాలని డిమాండ్ చేశారు. గత మూడు నెలల నుండి తెలంగాణ సినిమా వేదిక ఈ విషయమై పలు రకాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పెడచెవిన పెట్టిందని మండిపడ్డారు. తెలంగాణ సినిమా రంగానికి ప్రభుత్వమే అన్యాయానికి ఒడిగట్టిందన్నారు. ఈ విషయంలో తెలంగాణ సినిమా పెద్దలు ఆర్టిస్టులు కవులు కళాకారులు అందరు ఐక్యంగా తెలంగాణ సినిమా రంగానికి జరుగుతున్న అన్యాయం పై ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వేదిక ప్రతినిధులు జీ రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.



## పేద పిల్లలను పాఠశాలలు, హాస్టల్స్‌లో చేర్పించండి

### చదువు ద్వారానే గౌరవం, గుర్తింపు వస్తుంది

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య

సికింద్రాబాద్, జూన్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): చదువు ద్వారానే కుటుంబ గౌరవంతో పాటు సమాజ గుర్తింపు వస్తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. పేదరికంలో మగ్గకుండా పిల్లలను పాఠశాలలు హాస్టల్లో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పించాలని కోరారు. శుక్రవారం విద్యానగర్ బిసి భవన్ వద్ద నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలా వెంకటేష్ ఆధ్వర్యంలో బడికి బాట కార్యక్రమాన్ని ఆర్ కృష్ణయ్య ప్రారంభించి మాట్లాడారు. ప్రతి బీసీ ఎస్సీ, ఎస్టీలు తమ పిల్లలను బడికి పంపాలని ఆర్థిక స్తోమత లేని వారు హాస్టల్లో చేర్పించి చదువుకోవడానికి అవకాశం కల్పించాలన్నారు. రాష్ట్రంలోని వివిధ హాస్టల్లో మూడు లక్షల మంది విద్యార్థులకు ఉచిత భోజన వసతి సౌకర్యాలు, మంచి విద్యా ప్రమాణాలతో గురుకుల పాఠశాలలు ఉన్నందున పేద ప్రజానీకం వెనకడుగు వేయొద్దని సూచించారు. ప్రభుత్వం తరఫున ఒక్క పైసా ఖర్చు లేకుండా మూడవ తరగతి నుండి పీజీ వరకు చదువుకునే అవకాశం ఉందని పిల్లలు చదువుకుంటేనే భవిష్యత్తులో అభివృద్ధి చెంది పెదరికం తొలగిపోతుందన్నారు. ఉన్నత విద్యతోనే జ్ఞాన సమాజం ఏర్పడుతుందని సమాజంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, సి. రాజేందర్, వేముల రామకృష్ణ, రమ, భాస్కర్ ప్రజాపతి, పగిళ్ల సతీష్, బాలయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట డివిజన్ పరిధిలోని నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే మాధవరం



కూకట్ పల్లి, జూన్ 13(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గత నాలుగు రోజుల నుంచి ప్రతి డివిజన్ లోని అభివృద్ధి కార్యక్రమాలపై పరిశీలన చేస్తున్నారు.. ఈ నేపథ్యంలో శుక్రవారం మూసాపేట్ డివిజన్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పై పరిశీలన కొరకు ముందుగా మైసమ్మ చెరువు ప్రాంతాన్ని పరిశీలించి చెరువు వద్ద నాలా నిర్మాణం చేసేటప్పుడు రిటర్నింగ్ వాల్ ఎత్తు పెంచి దానిమీద బ్రిడ్జి నిర్మాణం చేయాలని, అలాగే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం వార్డ్ ఆఫీసు నందు నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై వినతి పత్రం అందించారు.. ముఖ్యంగా కబీర్ నగర్ నాలా కు సంబంధించి పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేసి దానిపై స్లాబ్ నిర్మించాలని అధికారులకు సూచించారు. బాలాజీ స్వర్ణపురి కాలనీలో పక్క కాలనీ వాళ్ల డ్రైనేజ్ ఆపడం వల్ల ఇబ్బంది అవుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకురాగా.. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. నీటి ప్రెజర్ సరిగ్గా రావడంలేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు తెలపగ.. కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఎట్టి పరిస్థితుల్లో నీటి సమస్య రాకూడదని లక్షల గ్యాలన్లతో ఎక్కడికక్కడ నీటి ట్యాంకులు నిర్మించుకున్నామని అయినా కూడా నీటి ఇబ్బంది తలెత్తడాన్ని సహించేది లేదని, ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా నీటి ప్రెజర్ పెంచాలని అధికారులకు తెలిపారు.. ముఖ్యంగా వీధిలైట్లు సమస్యను ప్రజలు ఆయన దృష్టికి తీసుకురాగా ఈ సమస్య అతి త్వరలోనే పరిష్కరిస్తామని నియోజకవర్గమంతా కూడా వీధిలైట్లు సమస్య ఉందని ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ వస్తున్నామని తెలిపారు... అలాగే ప్రజల అందించిన సమస్యలను అక్కడ అధికారులకు ఇచ్చి వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని తిరిగి మళ్ళీ సమీక్ష సమావేశంలో ఈ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులకు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్.. అన్ని విభాగాల అధికారులు డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

### జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

కాచిగూడ,జూన్ 13: ప్రతి మహిళా స్వయం కృషితో ఆర్థిక ప్రగతి సాధించాలని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఈనెల 27వ తేదీన నగరంలోని నోవోటెల్ లో జరగనున్న డైనమిక్ ఎంటర్ పెన్యూర్స్ ఉమెన్ ఇన్నోవేటర్స్ (దేవి) సంస్థ ఆవిర్భావ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరుకావలని కోరుతూ ఆ సంస్థ ప్రతినిధులు ఎమ్మెల్సీ కవితను శుక్రవారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో డైనమిక్ ఎంటర్ పెన్యూర్స్ ఉమెన్ ఇన్నోవేటర్స్ గౌరవ చైర్ పర్సన్ మడిపడిగె సత్యవతి ప్రసన్న, చైర్ పర్సన్ డాక్టర్ వేముల నీలిమ, వైస్ చైర్మన్ డాక్టర్ గుడుగుంట్ల కల్యాణి, చీఫ్ అడ్వయిజర్ మడిపడిగె రాజు, పల్లవి తదితరులు పాల్గొన్నారు.




## బస్సు ఛార్జీల పెంపు ప్రజాస్వామ్య విరుద్ధం.... అధిక బస్సు ఛార్జీలు పేదలపై భారం...

### కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు వివక్షతతో కూడుకున్నవి...

### బస్ భవన్ వద్ద ఆమ్ ఆద్మీ పార్టీ నిరసన....

సికింద్రాబాద్, జూన్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో 20% బస్సు ఛార్జీల పెంపు ప్రజాస్వామ్య విరుద్ధమని అశాస్త్రీయమని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులూ విజయ్ మల్లంగి మండిపడ్డారు. అధిక బస్సు ఛార్జీల పెంపు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల భారాన్ని పెంచుతుందని, ఇది పేదలపై పెను భారాన్ని మోపుతుందన్నారు. శుక్రవారం ఆర్టీసీ క్రాస్ రోడ్ బస్సు భవన్ వద్ద టి. రాకేష్ సింగ్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ బస్సు ఛార్జీల పెంపు పై ఆప్ రాష్ట్ర నాయకులు, ఆమ్ ఆద్మీ పార్టీ శ్రేణులు తమ ఆగ్రహాన్ని ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా హాజరైన విజయ్ మల్లంగి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు వివక్షతతో కూడుకున్నవని, మహిళలకు బస్సు ప్రయాణాన్ని ఉచితం చేసి పురుషులకు బస్సు చార్జీలు రెట్టింపు చేయడం మహిళల ఉచిత బస్సు ప్రయాణాల వాగ్దానానికి ద్రోహం అని ఆగ్రహం వ్యక్తం చేసారు. సాధారణ ప్రజల ప్రయోజనం కోసం రవాణా సేవ అందించబడినందున, ఎలాంటి లాభాలను ఆశించకుండా ప్రజల ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వమే ఆర్టీసీ అదనపు ఖర్చును భరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మర్చిపోయి ప్రజలపై భారీ ఛార్జీలు విధించడం సిగ్గు చేటన్నారు. పరిపాలనా మార్పులు తీసుకురావడం ప్రభుత్వమే ఎలక్ట్రిక్ బస్సులను నడపడం ద్వారా నష్టాన్ని తగ్గించాలని అన్నారు. ఆర్టీసీ బస్సు చార్జీల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో తమ ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ ప్రదర్శనలో ఆప్ నేతలు సుధారాణి, డా.లక్ష్మ నాయుడు, బాబూలాల్ పవార్, రాకేష్ రెడ్డి, ఆఫస సలాం, జావీద్ షరీఫ్, ఎండి. సోహైల్, ఎండి. షాబాజ్, డి. తివారి, రెహెమాన్ షరీఫ్, జుహీ, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## యానాదుల సంక్షేమం కోసం అసోసియేషన్ పాటుపడుతుంది

### 15న యానాదుల ఆత్మగౌరవ సభ...

### తెలంగాణ స్టేట్ యానాది స్ (గిరిజన) వెల్ఫేర్ అసోసియేషన్...



సికింద్రాబాద్, జూన్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో 20 వేల పైగా ఉన్న యానాదుల సంక్షేమం అభివృద్ధి ఐక్యత కోసం యానాదుల ఆత్మగౌరవ సభ ఈ నెల 15న తార్నాక మెట్టుగూడ రైల్వే ఆఫీసర్స్ క్లబ్లో నిర్వహిస్తున్నామని తెలంగాణ స్టేట్ యానాది స్ (గిరిజన) వెల్ఫేర్ అసోసియేషన్ పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం చిక్కడపల్లి లోని అసోసియేషన్ కార్యాలయంలో అ సంస్థ ప్రతినిధులు సాంబశివరావు, చిన్న శేషాద్రి, శ్రీనివాసులు హాజరై యానాదుల ఆత్మగౌరవ సభ పోస్టర్ను ఆవిష్కరించి మాట్లాడారు. యానాదుల సంక్షేమం కోసం అసోసియేషన్ పాటుపడుతుందని తెలిపారు. దీనిలో భాగంగా 15న ఆదివారం సభతో పాటు జనరల్ బాడీ మీటింగ్, ఫ్యామిలీ గెట్ టుగెదర్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షెడ్యూల్ ట్రైబల్స్ నేషనల్ కమిషన్ మెంబర్ హుస్సేన్, ఐఏఎస్ అధికారులు ఈ శ్రీధర్, ఏ సారథి, షెడ్యూల్ షెడ్యూల్ ట్రైబ్స్ ప్రతినిధి ఆంజనేయులు హాజరవుతున్నారని చెప్పారు. సంక్షేమం కోరే యానాదులు ప్రతి ఒక్కరు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు రమణ పాల్గొన్నారు.




## బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్‌కు వినతి పత్రం ఇచ్చిన కూకట్ పల్లి జనసేన నాయకులు

### జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, జూన్ 13(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ఖైరతాబాద్ లో గల బీసీ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ ను కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ జాబితా నుండి తొలగించిన 26 కులాల వారిని తిరిగి బీసీ జాబితాలో చేర్చవలసిందిగా బీసీ కమిషనర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరుకుంటూ.. కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ 14.08.2014 GOMS No : 3 ద్వారా గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 26 కులాలను బీసీ జాబితాలో నుండి తొలగించడం జరిగినది. ఈ 26 కులాల వారు ఆర్థికంగా వెనుకబడిన వారు వీరిలో ఆటో రిక్షా కార్మికులుగ, హమాలిలు, నిర్మాణ రంగ కార్మికుల, వీధి వ్యాపారులు వివిధ వృత్తులతో జీవనం సాగిస్తున్నారని, బీసీ జాబితా నుండి తొలగించడం వల్ల వీరికి ఆర్థిక ఉపాధి, ఉద్యోగాలు ,పిల్లలకు విద్యా అవకాశాలు కోల్పోయి గత 11వ సంవత్సరాలుగా వీరికి అన్యాయం జరిగిందని , ప్రస్తుతం 26 కులాలు వారు నిస్సహాయులై దయనీయ స్థితిలో ఉన్నారని , కావున వీరిని తిరిగి బిసి కులాల జాబితాలో చేర్చవలసిందిగా , బీసీ కమిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు తొలగించిన 26 కులాలకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ తరఫున కోరుచున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, ఎన్.నాగేంద్ర, కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ ,పోలిబోయిన శ్రీనివాస్ ,మాధవ్ పులగం సుబ్బు ,పుష్పలత ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయాలకతీతంగా ఎల్లమ్మ కల్యాణోత్సవం: తలసాని

అమీర్‌పేట: జులై ఒకటిన జరగనున్న బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవాన్ని రాజకీయాలకతీతంగా ఘనంగా నిర్వహించి విజయవంతం చేద్దామని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. కల్యాణోత్సవం, రథోత్సవ ఏర్పాట్లపై శుక్రవారం ఆలయం వద్ద వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆలయం ముందు నిర్వహించే కల్యాణాన్ని అన్ని వైపులా భక్తులు వీక్షించేలా ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయ ఆవరణలో మ్యాన్‌హోళ్లకు మూతలు సరిచూసుకోవాలని, మురుగునీరు లీకేజీ లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించే వారికి అవసరమైన వాటర్ ట్యాంకర్లను అందుబాటులో ఉంచాలని జలమండలి జీఎం హరిశంకర్, సీజీఎం ప్రభుకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం మూడు షిఫ్టులలో సిబ్బందిని నియమించాలన్నారు. హైమాస్ట్ లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షించాలని, అదనపు సిబ్బందిని నియమించాలని ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డికి సూచించారు.

## నక్సలైట్ల హింసాత్మక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### నక్సలైట్ల పిరికిపంద చర్య...

### ఏబీవీపీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ అలివేలి రాజు...



సికింద్రాబాద్, జూన్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): నక్సలైట్లు కత్తులతో, మారణ ఆయుధాలతో గురువారం రాత్రి ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య పై దాడి చేయడాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తున్నామంది. ఇది నక్సలైట్ల పిరికిపంద చర్యగా భావిస్తున్నామనీ ఏబీవీపీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ అలివేలు రాజు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అలివేలు రాజు మాట్లాడుతూ.. చావుల ఆదిత్య సిద్దిపేట జిల్లా, తన స్వగ్రామం ఆరేపెల్లి గ్రామంలో తన వ్యవసాయ బావి దగ్గర నుండి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు అతన్ని ఆపి ఆపరేషన్ కాగర్ కి మద్దతు తెలుపుతూ నువ్వు నిరసన తెలియజేస్తావా, నక్సల్స్ కే వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తావా, నీ సంగతి చూస్తాం, మేమేంటో చూపిస్తాం అని దుర్భాష లాడుతూ తన పొట్ట పై, తల పై, కత్తులతో, రాడ్లతో తీవ్రంగా దాడి చేసి పరారు కావడం నిజంగా బాధాకరమన్నారు. ఇలాంటీ దాడులకు ఏబీవీపీ ఎప్పుడు వెనుకడుగు వేయదు, మీ కత్తులకు, తుపాకులకు భయపడే కార్యకర్తలు ఏబీవీపీ లో లేరన్నారు. ఈ దాడి దేశభక్తి, విద్యార్థి ఉద్యమం పై దాడి ఇదే నక్సలైట్ల తుపాకీ తూటాలకు, కత్తి దాడులకు తెలంగాణ రాష్ట్రంలో 40 కి పైగా విద్యార్థి పరిషత్ కార్యకర్తలు చనిపోయిన విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్రంలో ఏనాడు వెనకడుగు వేయని విషయాన్ని నక్సలైట్లు గుర్తుంచుకోవాలన్నారు. ఈ దాడి నక్సలైట్ల అస్థిత్వం కోసం, ఓటమి భయంతో చేసిన దాడనీ, ఇలాంటి ఎన్ని దాడులకు అయ్యిన ఎదురు ఉండి పోరాడి నక్సలైట్ల కు తుపాకీ తూటాల ద్వారానే రాజ్యాంధికారం అనే నీచపు, కాలం చెల్లిన సిద్ధాంతానికి తగిన గుణపాఠం చెబుతా మన్నారు.



## అడిక్మెట్ అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడీ బాట...

### గృహ సందర్శన, అవగాహన కార్యక్రమం

సికింద్రాబాద్, జూన్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): చిన్నపిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని 3-6 సంవత్సరాల పిల్లల ఇంటింటికి వెళ్లి గృహ సందర్శన నిర్వహించి, అంగన్వాడీ సేవలపై వారి అభిప్రాయాన్ని తెలుసుకొని, పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన ను కల్పించి వారి పిల్లను ప్రైవేట్ లో కాకుండా అంగన్వాడీ స్కూల్ కు పంపవలసిందిగా అడిక్మెట్ అంగన్వాడీ కేంద్రం లో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బాలల హక్కుల కమిషన్ సభ్యులు మరిపల్లి చందన, కంచర్ల వందన గౌడ్, హైదరాబాద్ ఆర్జెడి మోతీ లతో కలిసి ర్యాలీ ప్రారంభిచి, ఇంటింటికి వెళ్లి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సికింద్రాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ రాంనగర్ సెక్టార్ అడిక్మెట్ అంగన్వాడీ కేంద్రం లో గంట కొట్టి మరీ పిల్లలను సాదరంగా ఆహ్వానించారు. అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి మెనూ లో భాగంగా లబ్ది దారులకు ఎగ్ బిర్యానీ ని ప్రారంభించారు. పిల్లలతో సెల్ఫీలు తీసుకున్నారు. అంగన్వాడీ కేంద్రం నిర్వహణ, సేవలపై సంతృప్తి ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలతో పాటు గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు, అమ్మమ్మ నానమ్మలు, సి డి పి ఒ, సూపర్వైజర్స్ డా. స్వప్న, తిరుమల, అంగన్వాడీ టీచర్స్ సంధ్య, అనుజ, ఝాన్సీ, రాధా, హెల్పర్ భూలక్ష్మి, ఏడబ్ల్యూటి, ఏ డబ్ల్యూ హెచ్, ఆశ లు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు గుర్తింపు గౌరవం కల్పిస్తుంది

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లిబీ జూన్ 13(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టం గుర్తిస్తుందని వారికి తగిన విధంగా గౌరవిస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డం బండి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గానికి సంబంధించి 35 మందితో ఇందిరమ్మ కమిటీలను రమేష్ ఆధ్వర్యంలో ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందన్నారు. త్వరలో డివిజన్ నియోజకవర్గం జిల్లాస్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్టు బండి రమేష్ తెలిపారు. ఈ కమిటీల్లో సీనియార్టీకి సిన్సియార్టీకి ప్రాధాన్యమిచ్చి పదవులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని ఎవరు నిరుత్సాహపడవద్దన్నారు. అనంతరం గురువారం జరిగిన విమాన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. మూడు నెలల క్రితం జరిగిన యాక్సిడెంట్ లో తీవ్రంగా గాయపడి కోలుకున్న పార్టీ కార్యకర్త బాబ్జికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ లక్ష 75 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ, బి బ్లాక్ అద్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా టిడబ్ల్యూజేఎఫ్

**ఘనంగా టిడబ్ల్యూజేఎఫ్ తృతీయ మహాసభలు**

**ఏకగ్రీవంగా హనుమకొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

**అధ్యక్ష కార్యదర్శులుగా టీవీ రాజు గౌడ్, అంతడుపుల శ్రీనివాస్**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్) అండగా ఉంటుందని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు కార్యదర్శులు మామిడి సోమయ్య బి బసవ పున్నయ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మూడవ మహాసభలు జరిగాయి. టిడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు గౌడ్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మామిడి సోమయ్య, బి బసవ పున్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంక్షేమం కోసం పాటుపడుతున్న ఒకే ఒక్క ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో ఉన్న మిగతా రెండు యూనియన్ల కన్నా మా టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కొందరు యూనియన్ నాయకులు మా యూనియన్ బలపడుతుందని ఈర్షతో మాపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు ఆ రెండు యూనియన్ల గత ప్రభుత్వానికి వంతపడితే ప్రస్తుత ప్రభుత్వానికి మరొక యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవా చేశారు. జిల్లాలోని టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలోపాతం చేస్తున్న జిల్లా నాయకులను అభినందించారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవ పున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టులకు గత ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని.. జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని మండిపడ్డారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రిడేషన్ ఇవ్వకుండా మూడు నెలలకు ఒకసారి స్టిక్కర్ల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా వెంటనే జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్లు జారీ చేసి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కార్యదర్శి ఆనందం మాట్లాడుతూ రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ 20 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వివిధ సంఘ నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు.



ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కమిటి..**

అధ్యక్షులు టీ.వీ.రాజు, కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, కోశాధికారి ఈసంపల్లి రమేష్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్, సంయుక్త కార్యదర్శి మండ రాజేష్, ఈర్ల తిలక్, కార్యవర్గ సభ్యులు కొండ్రు దయాకర్, ఎల్లంకి జగపతిరావు, మారుపట్ల శంకర్, కే. ప్రవీణ్, డి.రవీందర్, ఏకు రవికుమార్, ఎం.ఎస్. రావు, సయ్యద్ అలీ, బొల్లపల్లి రాజు ఏకగ్రీవంగా నియమించారు. దీనితోపాటుగా నేషనల్ కౌన్సిల్ సభ్యులు చుంచు ఐలయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొక్క దయాసాగర్, పోలమారి గోపాల్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ అధ్యక్షులు గూడెల్లి నాగేందర్, కార్యదర్శి దాసరి విజయ్ కుమార్, కోశాధికారి బానోత్ దేవేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కమిటీ అధ్యక్షులుగా గిరెడ్డి అనిల్ రెడ్డి, కార్యదర్శిగా దామెర వెంకటేష్, కోశాధికారి గూగులోతు హుస్సేన్ నాయక్ లను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య ప్రకటించారు.



## ప్రజా ఆరోగ్య పరిరక్షణ అవగాహన సదస్సు కార్యక్రమం

వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 13 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా ఆరోగ్య పరిరక్షణ సదస్సు100 రోజులలో భాగంగా శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గ్రాండ్ గాయత్రి హొటల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఎంసిహెచ్వో రాజిరెడ్డి హాజరై ప్రజా ఆరోగ్యం పైన అవగాహన కల్పిస్తూ పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరారు, స్థానిక కార్పొరేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రజారోగ్యం పైన ప్రభుత్వం చేస్తున్న వివిధ రకాల అవగాహన సదస్సులు సఫలీకృతమై ప్రజల ఆరోగ్యాన్ని రక్షిస్తున్నాయని ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడంలో పారిశుద్ధ కార్మికుల పాత్ర గణనీయంగా ఉందని వారిని గౌరవించడం ద్వారా సమాజంలో వారికి హోదా పెరుగుతుందని తెలియజేశారు. పరిశుద్ధ కార్మికుల పరిరక్షణ కోసం వరంగల్ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మంత్రి కొండా సురేఖమురళీధర్ రావు ప్రత్యేక దృష్టి పెట్టి వారి శ్రేయస్సు కోరుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ రాజేష్ ,ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్, చింతాకుల సునీల్ కుమార్ ,బాష్పాక సదానందం, చేలుకల రాజు, ఐలోని రాజు, ఏనుగ శైలజ, చెమ్మల సాగర్, జవాన్లు ,పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ స్నేహ శబరీష్

### భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్





హనుమకొండ జిల్లా, వాయిస్ టూడే: హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా బదిలీ పై వచ్చిన స్నేహ శబరీష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ స్నేహ శబరీష్ కు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతర శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ స్నేహ శబరీష్ కుటుంబ సమేతంగా భద్రకాళి అమ్మవారిని శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శనం చేసుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు, వేద పండితులు ఆశీర్వచనాలను అందించారు.

# డబ్బు కోసం మేనత్తను హతమార్చిన మేనల్లుడు అరెస్టు

### నిందితుడిని అరెస్టు చేసిన గీసుకొండ పోలీసులు పోలీసులు



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 13 : మద్యానికి అలవాటు పడి, జల్సాలకు అవసమైన డబ్బు కొసం మేనత్తను అతిదారుణంగా హత్యచేసి ఒంటి మీద వున్న నగలను చోరీ చేసిన మేనల్లుడిని గీసుగొండ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసారు. ఈ అరెస్టుకు సంబందించి ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్ వివరాలను వెల్లడిస్తూ, ఈ నెల 7వ తేది న గీసుగొండ మండలం, స్థంబాలపల్లి గ్రామానికి చెందిన కుచన స్వరూప (70) సంవత్సరాల వృద్దురాలిని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసినట్లుగా మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అదేశాల మేరకు ఈస్ట్‌జోన్ డిసిపి అధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన గీసుగొండ పోలీసులు ప్రస్తుతం పోలీసుల వద్ద వున్న టెక్నాలజీని వినియోగించుకోని వృద్దురాలని దారుణంగా హత్య చేసింది మృతురాలి మేనల్లుడు వరంగల్ మట్టెవాడ ప్రాంతం, రాజీవ్ కాలనీలో నివాసం వుండే రేకులపెల్లి ప్రణయ్ అని పోలీసుల దర్యాప్తులో నిర్థారణ కావడంతో పోలీసులు నిందితుడిని శుక్రవారం అదుపులోకీ తీసుకొని అరెస్టు చేసి గీసుగొండ పోలీస్ స్టేషన్ తరలించి విచారించగా. పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు ప్రవైయిట్ ఉద్యోగ%శీ% చేస్తూ వచ్చిన జీతంతో మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవాడు.అలాగే తన జల్సాలతో పాటు ద్విచక్ర వాహనం కోనుగొలు చేసేందుకు ఇతరు ల వద్ద నుండి పెద్ద మొత్తం లో నిందితుడు అప్పులు చేసాడు. డబ్బులు తిరిగి ఇవాల్సిందిగా డబ్బులు అప్పు ఇచ్చిన వాళ్ళు ఒత్తిడి తీసుకరావడంతో, నిందితుడు సులభంగా డబ్బు సంపాదించేందుకుగాను తాళం ఇండ్లల్లో చోరీలకు పాల్పడ్డాడు. ఇందులో గీసుగొండ, మట్టెవాడ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చోప్పున మొత్తం నాలుగు చోరీలకు పాల్పడ్డాడు. అయిన నిందితుడి అప్పులు తీరకపోవడంతో పాటు జల్సాలు మరింత చేయసాగాడు. ఈ క్రమంలో గీసుగొండ స్థంబాలపల్లి గ్రామంలో ఒంటరిగా నివాసం వుంటున్న మృతురాల్కెన తన మేనత్తపై నిందితుడి దృష్టి పడిరది. ఆమె వద్ద పెద్ద మొత్తం డబ్బు వుంటుంది కావున ఆమెను చంపి డబ్బు,బంగారం దోచుకోవచ్చుని అలోచన నిందితుడు ఈ నెల 7వ తారీకున తన మేనత్త వద్దకు వస్తున్నట్లుగా సమచారం ఇచ్చిన నిందితుడు మార్గమధ్యంలో స్థంబాలపల్లి మద్యం దుకాణంలో రెండు బీర్లు కొనుగోలు చేసి వాటితో తన మేనత్త వాళ్ళ ఇంటికి జరిగిన సాయంత్రం చేరుకున్నాడు. నిందితుడు మేనత్త కలిసి మద్యం సేవించిన అనంతరం మృతురాలి ఇంటిలోనే రాత్రి నిద్రించాడు. మృతురాల్కెన మేనత్త గాడ నిద్రపోతున్నది అని నిర్థారించుకున్న నిందితుడు వ్యాయామ సామగ్రి అయిన డంబెల్‌తో మేనత్త తలపై కొత్తడంతో మృతురాలు స్వరూప సంఘటన స్థలంలోనే మరణించింది. తన మేనత్త మరణించినట్లుగా నిర్థారించుకోని నిందితుడు ప్రవీణ్ తన మృతురాలి ఒంటిపై వున్న బంగారు అభరణాలతో పాటు ఇంటిలోని వెండి సామాను, కొంత డబ్బును దోచుకొని వెళ్ళాడు. అనంతరం నిందితుడు హత్య చేసే క్రమంలో తన చేతిని గాయం కావడంతో నిందితుడు వరంగల్‌లోని తన ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత ఒంటిపై వున్న రక్తమరకలతో కూడిన బట్టలను తన ఇంటిపై విప్పి అనంతరం స్థానిక యం.జి.యం వెళ్ళి చేతికి చికిత్స చేయించుకున్నట్లుగా నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించాడు. నిందుతని వద్ద నుండి పోలీసులు 18 లక్షలు విలువ గల సుమారు 170 గ్రాముల బంగారు, 34 గ్రాముల వెండి ఆభరణాలతోపాటు పదివేల రూపాయల నగదు, ద్విచక్ర వాహనం ఒక సెల్ ఫోను ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పట్టుకొవడం ప్రతిభ కబరిచన గీసుగొండ్ పోలీస్ స్టేషన్, టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బందిని డిసిపి అభినందించారు.

## వేములవాడ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ లోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల మరియు కళాశాల యందు మిగిలిన సీట్లకు గాను దరఖాస్తు స్వీకరణ జరుగుతున్నది. 5,6,7 మరియు 8 వ తరగతి విద్యార్థులకు (ముస్లిం, క్రిస్టియన్, బుద్ధి, సిక్కు,జైన) సీట్లకు అవకాశం కలదు. సంబంధిత ఆధార్ డాక్యుమెంట్లతో పాఠశాల యందు సంప్రదించగలరు. 100% పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన పాఠశాల అని మరియు సిరిసిల్ల జిల్లాలో ఇంటర్ ఒకేషనల్ లో రాష్ట్రస్థాయి ఇంటర్ లో మొదటి ర్యాంకు సాధించిన గురుకుల కళాశాలని ఇందులో %మీూ, ఋ% మొదటి సంవత్సరంలో మైనారిటీ సీట్లకు అవకాశం కలదు అని తెలిపారు. పూర్తి అనుభవాగ్యులైన అధ్యాపక బృందంతో ప్రైవేట్ విద్యాసంస్థలతో పోటీపడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాలను రాష్ట్రస్థాయికి తీసుకెళ్తూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్నట్లు ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలిపారు. విద్యార్థులకు పూర్తి ఉచితంగా అన్ని సదుపాలతో ప్రభుత్వం గురుకుల పాఠశాల యందు విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అడ్మిషన్ వివరాల కొరకు సంప్రదించవలసిన నెంబర్లు. 79950579080 , 8008973439 , ఇంటర్మీడియట్ 7097213355.

## రేపు జాతీయ లోక్ అదాలత్

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ.నీరజ



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: రేపు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ.నీరజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు, కక్షిదార్లు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని, ప్రజలకు సంబంధించిన సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించు కోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచించారు.



## ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలి

### మండల విద్యాశాఖ అధికారి: దుగ్గిరాల రమణయ్య

### ఎమ్ఈఓ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం

ముదిగొండ మండలం జూన్ 13: విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రతియేటా నిర్వహించే ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్య క్రమాన్ని 2025 26 విద్యా సంవత్సరానికి ఈ నెల జూన్ 6 - 19వ తేదీ వరకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ ఆదేశాలతో నిర్వహిస్తున్నట్లు ముదిగొండ మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల రమణయ్య తెలిపారు అందులో భాగంగా ఎడవల్లి మండల ప్రాథమిక ప్రైమరీ పాఠశాలలో అర్చకుల చేతుల మీదుగా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రమణయ్య మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య పెంచేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 6 వ తేది మొదటి రోజున అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గ్రామసభలు నిర్వహించినట్లు ఈ గ్రామ సభలకు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటుగా గ్రామ ప్రజలను ఆహ్వానించి విద్యార్థుల సంఖ్య పెంపునకై వారి నుండి సలహాలు, సూచనలు తీసుకుంటూ ముందుకు వెళ్ళాలని ఉపాధ్యాయ, ఉపాధ్యాయులను కోరారు. సర్కారు బడుల్లోని వసతులు, నాణ్యమైన బోధనను ప్రజలకు వివరించనున్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీలు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు అనంతరం ముదిగొండ మండల పరిధిలోని పమ్మి గ్రామంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ పంచాయితీ సెక్రటరీ మరీదు రాధిక హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## రైతు వేదికలో రెవెన్యూ సదస్సు

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట /రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలోని రైతు వేదికలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. డిప్యూటీ ఎమ్మార్వో వి.మురళీకృష్ణ మాట్లాడుతూ రైతుల భూమి సమస్యలను రైతులు రైతు వేదికలో ప్రత్యక్షంగా అధికారులను కలిసి తమ యొక్క సమస్యలను సంబంధిత పత్రాలతో అధికారుల దృష్టికి తీసుకువస్తే వారి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని బొప్పాపూర్ రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. డిప్యూటీ ఎంఆర్ఓ వి.మురళీకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, జూనియర్ అసిస్టెంట్లు సంతోష్, సాధన, లావణ్య మరియు రైతులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త చిట్ల సతీష్ తండ్రి చిట్ల నారాయణ ఇటివల క్యాన్సర్ తో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, సీనియర్ నాయకులు వెంకట రమణ రావు, మెరుగు శ్రీనివాస్ గౌడ్, నర్సింహారెడ్డి, వేణుగోపాల్, రవితేజ, శ్రీనివాస్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## చైతన్య బుక్స్ దందా!

### రూ.7వేలు విలువ చేసే బుక్స్ ను రూ.12 వేలకు విక్రయిస్తున్నారు

### శ్రీ చైతన్య పాఠశాల ముందు బీజేవైఎం ఆందోళన

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ప్రైవేట్ పాఠశాలల్లో బుక్స్ ను అమ్మొద్దని ఆంక్షలు ఉన్నప్పటికీ అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రుల జేబులకు తూట్లు పొడుస్తున్నారని శ్రీ చైతన్య స్కూల్ ముందు బీజేవైఎం దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం బుక్స్ ను ఓ పార్టీ ఆఫీస్ పక్క సంది లోని ఓ భవనంలో భారీగా డంప్ చేసి అధిక రేట్లకు అమ్ముతున్నారని బిజెవైఎం ఆరోపిస్తూ శుక్రవారం పాఠశాల ముందు నిరసన తెలిపారు. సంబంధిత పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కు సూచించారు. ఒక్కో విద్యార్థిపై సుమారు రూ.5000 కు పైగా వసూలు చేస్తూ దోపిడికి పాల్పడుతున్నారని మండల బీజేవైఎం నాయకులు పేర్కొన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు పాఠశాలకు చేరుకుని ఆందోళన చేస్తున్న బీజేవైఎం నాయకులను శాంతింప చేశారు. వారిలో శ్రీకాంత్, ప్రకాష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇంచార్జి ఈవో రాధభాయ్



వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: రాజన్న ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి ని బదిలీ చేసిన నేపథ్యంలో వేములవాడ ఆర్ డి ఓ గా విధులు నిర్వహిస్తున్న రాధభాయ్ ని రాజన్న ఆలయ ఇంచార్జి ఈఓ గా ప్రభుత్వం నియమించిన నేపథ్యంలో ఈరోజు బాధ్యతలు స్వీకరించిన అనంతరం స్వామి వారిని దర్శించుకుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వాచనం చేసినారు. ఆలయ ఏ ఈ ఓ బి.శ్రీనివాస్ ఆర్ డిఓ రాధభాయ్ కి శేషవస్త్రం అందజేసి లడ్డు ప్రసాదం ఇచ్చారు. కాగా, రాజన్న ఆలయ ఈవోగా విధులు నిర్వర్తించి దేవాదాయ శాఖ రాష్ట్ర కార్యాలయంలో మల్టీ జోన్ 2 డీసీగా బదిలీపై వెళ్లిన కె. వినోద్ రెడ్డి కూడా తన కుటుంబ సభ్యులతో కలిసి రాజన్నను దర్శించుకున్నారు. స్వామివారి కల్యాణ మండపంలో అర్చకులు వారికి వేదోక్త ఆశీర్వాదం ఇవ్వగా, డీఈ రాంకిషన్ రావు, మహిపాల్ రెడ్డి శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు.

## కార్మిక హక్కుల కోసం జూన్ 17న హైదరాబాద్‌లో భారీ ధర్నాకు పిలుపు : కడారి రాములు



వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడలో ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్మికుల హక్కులను హరించే విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు. గత 11 సంవత్సరాల్లో 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కేవలం నాలుగు కార్మిక కోడ్‌లుగా విభజించడం కార్మికుల భవిష్యత్‌ను గండిపెట్టే చర్యగా ఆయన అభివర్ణించారు. 1996లో అప్పటి యుపిఎ ప్రభుత్వం కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, భవన నిర్మాణ కార్మికుల కోసం లేబర్ కార్డులు, 1% సెస్ నిధుల ద్వారా వారి సంక్షేమాన్ని బలోపేతం చేసే చట్టాన్ని రూపొందించినట్లు ఆయన గుర్తుచేశారు. అయితే ఇటీవల రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు ఈ నిధులను %బా×జ% లాంటి ప్రైవేట్ రంగాలకు మళ్లించే ప్రయత్నాలు చేస్తూ కార్మికుల న్యాయమైన హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో జూన్ 17న హైదరాబాద్‌లో జరిగే ఏఐటీయూసీ ఆధ్వర్యంలోని భారీ ధర్నాను విజయవంతం చేయాలని, భవన నిర్మాణ రంగానికి చెందిన అన్ని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటుకోవాలని కడారి రాములు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గాజుల పోశెట్టి, కుమ్మరి కొమురయ్య, కోరేపు శ్రీను, ఎల్ల దేవరాజు, ఎల్ల స్వామి, డప్పు శ్రీను, పరెపెల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

## నేవూరి వెంకట్ రెడ్డి బాపు విగ్రహానికి మోక్షం..

### విగ్రహం తయారు చేయించిన మాజీ జెడ్పిటిసి వడ్నాల నరసయ్య

### కుల సంఘాలతో కమిటీ..

### స్థల పరిశీలన అనంతరం ఏర్పాటుకు సన్నాహాలు



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన దివంగత మాజీ ప్రెసిడెంట్ నేవూరి వెంకట్ రెడ్డి బాపు విగ్రహానికి మోక్షం లభించింది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన వెంకట్ రెడ్డి బాపు గ్రామంతో పాటు మండలానికి వివిధ పదవుల్లో ఉండి సేవలను అందించారు. గ్రామానికి నిస్వార్థంగా సేవలు అందించి అనారోగ్యంతో 2014 జూన్ 28న తుది శ్వాస విడిచారు. అనంతరం తన విగ్రహాన్ని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని వివిధ కులాలకు చెందిన సభ్యులు కోరారు. విగ్రహ ఏర్పాటుకు 11 ఏళ్లుగా బీజం పడలేదు. దీంతో మాజీ జెడ్పిటిసి వడ్నాల నరసయ్య ముందుకు వచ్చి బాపు విగ్రహాన్ని మూడు ఫీట్ల ఎత్తుతో హైదరాబాదులోని ఓ ప్రముఖ కళాకారుని దగ్గర తయారు చేయించారు. ఒకటి రెండు రోజుల్లో నాయకులతో చర్చించి అన్ని కుల సంఘాల సభ్యుల సూచనలతో ఓ కమిటీ ఏర్పాటు చేసి స్థలాన్ని పరిశీలించి పిల్లర్ నిర్మాణం చేయడం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. విగ్రహ ఏర్పాటు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## బల్దియా కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన చాహాత్ బాజ్ పేయి

### కమీషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది

వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 13 : గ్రేటర్ వరంగల్ బల్దియా నూతన కమిషనర్ గా చాహాత్ బాజ్ పయ్ శుక్రవారం ప్రధాన కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తానని, కరీంనగర్ లో మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన అనుభవం ఉందని మున్సిపల్ సర్వీసుల పై అవగాహన ఉందని స్పష్టంచేసిన కమిషనర్ సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి నగర పరిశుభ్రతకు తోడ్పడడం తో పాటు వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే లక్ష్యం,భవన నిర్మాణ అనుమతులకు జారీ చేసే విధానాన్ని, శానిటేషన్ విభాగం లో విధులు నిర్వహించే సిబ్బంది సంఖ్య చెత్త తరలింపు జరిపే వాహనాలకు జీ పి ఎస్ అనుసంధానం , తదితర అంశాలను సంబంధిత విభాగాల అధికారులకు అడిగి తెలుసుకున్నారు. అన్ని విభాగాల అధికారులు సిబ్బంది సహకారం తో నగర అభివృద్ధి కి కృషి చేస్తానని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. అనంతరం బల్దియా లోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు సిబ్బంది కమిషనర్ కు పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందజేసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్)రాజేశ్వర్ సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి యం ఎచ్ ఓ రాజేష్,ఇంచార్జి ఎస్ ఈ ,సిటీ ప్లానర్ లు శ్రీనివాస్ రవీందర్ రాడేకర్ పి ఆర్ ఓ ఆయుబ్ అలీ డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, ఈ ఈ లు డి ఈ లు, ఆర్ ఓ లు ఆర్ ఐ లు తదితరులు ఉన్నారు.



## ఘనంగా కాకతీయ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ వార్షికోత్సవ వేడుకలు

### సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఫిజియోథెరపీ విభాగానికి ప్రాధాన్యత కల్పిస్తాం

### ఫిజియోథెరపిస్టుల సేవలను ప్రభుత్వ స్థాయిలో మరింత విస్తరిస్తాం: ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, వాయిస్ టుడే: హనుమకొండలోని ప్రముఖ కళా వేదిక కాళోజీ కళాక్షేత్రంలో జరిగిన కాకతీయ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపీ వైద్య విధానం ఆధునిక వైద్యంలో కీలక పాత్ర పోషిస్తుందని, వృద్ధాప్య సమస్యలు, స్పోర్ట్స్ ఇంజురీస్, న్యూరోలాజికల్ సమస్యలు, శస్త్రచికిత్సల తరువాత కోలుకునే దశలో ఫిజియోథెరపీ అనేది ఎంతో ఉపయోగకరమైన వైద్యమార్గం అని అన్నారు. వరంగల్ నగరంలో అత్యాధునికంగా నిర్మించబోయే ఎంజీఎం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో ఫిజియోథెరపీ విభాగానికి ప్రాధాన్యత కల్పిస్తమని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. నిపుణులైన ఫిజియోథెరపిస్టుల సేవలను ప్రభుత్వ స్థాయిలో మరింత విస్తరిస్తాం అని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధిపై పూర్తిగా దృష్టి సారించిందని, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు అనేక చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే వివరించారు. ఫిజియోథెరపీ విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ సేవలందిస్తూ రాష్ట్ర ఆరోగ్య రంగాన్ని మరింత శక్తివంతం చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వైద్య విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ వారితో సరదాగా మమేకమైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వార్షికోత్సవ వేడుకలను స్ఫూర్తిదాయకంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అసోసియేషన్ అఫ్ ఫిజియోతెరపిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు పెరుమాండ్ల రామకృష్ణ, డైరెక్టర్ లు డాక్టర్ బి.ఎస్ రెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కాకతీయ కాలేజ్ అఫ్ ఫిజియోథెరపీ సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.



## టిపిసిసి ఉపాధ్యక్షులు నమిండ్లను కలిసిన కాంగ్రెస్ నాయకులు

హనుమకొండ, వాయిస్ టుడే: ఇటీవల నూతనంగా టిపిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులైన నమిండ్ల శ్రీనివాస్ ను 14 డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ ఆధ్వర్యంలో వారి నివాసం కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. రానున్న రోజుల్లో అందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ హనుమకొండ వర్కింగ్ ప్రెసిడెంట్ పులిచేరి రాధాకృష్ణ, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పస్తం శంకర్, ఏనుమాముల గ్రామ పార్టీ అధ్యక్షులు సౌరం చిన్ని, సుందరయ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు త్రికోవెల శీను, బాలాజీ నగర్ గ్రామ అధ్యక్షుడు కడెం కుమార్, ఎస్సార్ నగర్ యూత్ అధ్యక్షుడు పల్లకొండ చందు, సౌరం ప్రభాకర్, సౌరం అభిలాష్, కోగిల సుధాకర్, ఖల్నాయక్, కాశెట్టి కమలాకర్, సౌరం మాణిక్యం, ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఏకాబ్రాచారి, తిరుపతి, ఎం.డి సంధాని, ఎం.డి యూసుఫ్ సంగారబోయిన రాజు, ఎం.డి ఖాజా, రేహాన్ ఖాన్, వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 14 జూన్ 2025



## మరణించిన బిఆర్ఎస్ నాయకుని కుటుంబానికి బియ్యం అందజేత

### అమ్మ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఆకుల మురళి మోహన్ గౌడ్

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా పనిచేసిన గడ్డి నర్సయ్య మరియు తన కుమారుడు గడ్డి నరేందర్, తల్లి ఎల్లవ్వ మూడు వారాల్లో ముగ్గురు మరణించగా వారి కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఆకుల మురళి మోహన్ గౌడ్ 50 కిలోల సన్నబియ్యాన్ని వారి సగృహానికి వెళ్లి అందజేశారు. వివరాల్లోకి వెళితే వారు మాట్లాడుతూ... వివిధ కారణాలవల్ల ఒకే కుటుంబంలో మూడు వారాల్లో ముగ్గురు మరణించడం చాలా బాధాకరమని, గడ్డి నర్సయ్య ఉద్యమ సమయంలో చాలా చురుకుగా పని చేశారని గుర్తు చేశారు వివిధ కారణాలవల్ల ముగ్గురు చనిపోవడం కుటుంబానికి తీరని లోటని తెలిపారు. నర్సయ్య కుటుంబం రేక్కాడితే కాని డొక్కాడని కుటుంబం అని ఇట్టి విషయాన్ని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆకుల మురళీమోహన్ గౌడ్ కు బెస్త నరేష్ నిన్నటి రోజున తెలుపగా వెంటనే స్పందించి కుటుంబానికి అండగా నేనున్నానని ఎలాంటి ఆపద వచ్చినా వారికి తోడుంటానని తెలిపి ఈరోజు వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. అమ్మ ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు సుమారు 100 నిరుపేద కుటుంబాలను ఆదుకున్నామని తెలిపారు. ఇంకా దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి నర్సయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. కుటుంబ సభ్యులు ఆకుల మురళీమోహన్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో సౌడాలమ్మ కళ్యాణం

### సౌడాలమ్మను దర్శించుకున్న కేకే మహేందర్ రెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సౌడాలమ్మ కళ్యాణం బోనాలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు, ఆయన సౌడాలమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అక్కడ ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, రేవంత్ రెడ్డి మిత్రమండలి అధ్యక్షులు గూడ విజయ్ రెడ్డి, నాయకులు, కొండాపురం బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బందారి బాల్రెడ్డి డైరెక్టర్లు కృష్ణారెడ్డి, గుల్లపెల్లి లక్ష్మారెడ్డి, మెండే శ్రీనివాస్ యాదవ్, రాజిరెడ్డి గొల్లపల్లి మల్లేశం, రవి గుప్తా, యాదవ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి బదిలీ

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ కార్య నిర్వహణ అధికారిగా పనిచేస్తున్న వినోద్ రెడ్డి అనూహ్యంగా బదిలీ అయ్యారు. ఆయనను హైదరాబాదులోని రాష్ట్ర దేవాదాయ శాఖలో డిప్యూటీ కమిషనర్ గా బదిలీ చేస్తూ దేవదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆలయ కార్యనిర్వహణ అధికారిగా తాత్కాలికంగా ఆర్డిఓ రాదాబాయ్ ని నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## వేములవాడ ఆలయ రోడ్డు భూ నిర్వాసితులకు పరిహారం పంపిణీ

### 40 మందికి నష్టపరిహారం చెక్కులు అందజేత

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ పట్టణంలో ఆలయ రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాల సముదాయంలో శ్రీమతి రాధాబాయి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కలెక్టరేట్ అధికారులు చెక్కులు పంపిణీ చేశారు వేములవాడలోని 40 మంది భూ నిర్వాసితులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యమే ఇంటి ఆరోగ్యం

### - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్




జమ్మికుంట జూన్ 13 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సి.డి.ఏం.ఎ ఆదేశాల మేరకు 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మహిళలకు, పారిశుద్య కార్మికులకు ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్ వో చందు, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతాప్, మెప్మా జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ శ్రీవాణిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ హెల్త్ క్యాంపులో ప్రతి మహిళ, పారిశుద్య కార్మికులు వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ వైద్య పరీక్షలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంపు ఉదయం నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెద్ద పెద్ద పట్టణంలోని ఆసుపత్రిలో వేలాది రూపాయలు వెచ్చించి ఓపికగా ఉంటారు. అదేవిధంగా ఈ ప్రత్యేక హెల్త్ క్యాంపులో ప్రతి ఒక్కరు ఓపికగా ఉండి వైద్య పరీక్షలు నిర్వహించి ముందుకు తీసుకొని వెళ్ళాలన్నారు. మన ఆరోగ్యం మన ఓపిక అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటి డి.ఎం. అండ్ హెచ్ వో చందు మాట్లాడుతూ ప్రత్యేకంగా మహిళలను దృష్టిలో పెట్టుకొని మహిళా వైద్యులతో ఈ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే వ్యాధులను ముందుగా గుర్తించి వ్యాధిని అరికట్టాలన్నారు. ఈ వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరు పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. మహిళలో అధిక మరణాలు రొమ్ము క్యాన్సర్, ఎముకల క్యాన్సర్ లతో సంభవిస్తున్నాయన్నారు. వాటిని ముందుగా పరీక్షలు నిర్వహించి, చిన్న గాయం ఉన్న పరీక్షలు నిర్వహించుకుని, వచ్చే వ్యాధులను అరికట్టాలన్నారు. వైద్యులకు ఎటువంటి మొహమాటం లేకుండా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. మహిళల ఆరోగ్యం ఇంటికి రక్షణ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చందన, వైద్యులు హిమబిందు, మహోన్నత పటేల్, కంటి వైద్యులు జలధర్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, హెల్త్ సూపర్ వైజర్ రచన, అరుణల, మెప్మా సి.ఎల్ అర్పిలు మంజుల, జ్యోతి, ఏ. ఎన్ఏం లు రజిత, మంజుల, రాధ, సాజిద, కవిత మెప్మా అర్పిలు, సంఘ సభ్యులు, పారిశుద్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.



## విద్యార్థులకు హారతి ఇచ్చి స్వాగతం పలికిన శ్రీ చైతన్య

ఖమ్మం, జూన్ 13 ( వాయిస్ టుడే ) స్థానిక మామిల్లగూడెం లో గల శ్రీ చైతన్య స్కూల్లో పాఠశాల ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేసవి సెలవులు అనంతరం ఖమ్మం మామిల్లగూడెం శ్రీ చైతన్య పాఠశాల పునఃప్రారంభమైంది. మొదటి రోజు విద్యార్థులకు హారతి ఇచ్చి, పుష్పాలతో స్వాగతం పలికారు. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల నవ్వులతో, సందడితో మారుమోగింది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా హాజరై, పాఠశాల పునఃప్రారంభాన్ని వేడుకలుగా మార్చారు. పూసల తోరణాలు, బెలూన్ అలంకరణలు, సంగీతం విద్యార్థుల ఆనందాన్ని రెట్టింపు చేశాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేత, ప్రిన్సిపాల్ నీరజ, డీన్ ఉమా, ప్రైమరీ ఇంచార్జ్ హారిక, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ గీత మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. పాఠశాల ప్రారంభం సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహించగా, తల్లిదండ్రులు, విద్యార్థులు, అధ్యాపకులు అందరూ హర్షోత్సాహాలతో పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం నూతన విద్యా విధానాలను అనుసరిస్తామని, ప్రతి విద్యార్థి ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తామని తెలిపారు.

## కవిత డిగ్రీ కళాశాల విద్యార్థిని అనుమల సహజకు గోల్డ్ మెడల్



ఖమ్మం, జూన్ 13 ( వాయిస్ టుడే): కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన ర్యాంకులలో కవిత కళాశాల విద్యార్థిని అనుమల సహజ %దీూఎ% బయోటెక్నాలజీ విభాగంలో 1 ర్యాంకుతో పాటు గోల్డ్ మెడల్ సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ పారుపల్లి ఉషా కిరణ్ కుమార్ తెలియపరిచారు. ఈ మేరకు సదరు విద్యార్థిని కళాశాలలో అభినందించారు. కవితా డిగ్రీ కాలేజ్ విద్యార్థిని ఖమ్మం జిల్లా ఖ్యాతిని యూనివర్సిటీ స్థాయిలో లో అగ్రస్థానంలో ఉంచినట్టు తెలిపారు.జూలై 7వ తారీఖున జరిగే కాకతీయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో గవర్నర్ చేతుల మీదగా బంగారు పతకాన్ని అందుకో నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రాధాకృష్ణమూర్తి మరియు పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రోజా రాణి మరియు బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ జి పవన్ కుమార్, విభాగాధిపతులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది అభినందించారు.

## ముత్తారం గ్రామ పంచాయితీ బిల్డింగ్ పనులను పరిశీలించిన తహాశీల్దార్



ముదిగొండ మండలం జూన్ 13 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని ముత్తారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ద్వారా 20 లక్షల నిధులతో మంజూరై నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణం పనులను శుక్రవారం తహాశీల్దార్ సునీతా ఎలిజబెత్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని సూచించారు.ఇప్పటివరకు 20 శాతం నిర్మాణం పనులు పూర్తయ్యాయని స్పెషల్ ఆఫీసర్ వివరించారు. మిగతా 80 శాతం నిర్మాణం పనులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా,స్పెషల్ ఆఫీసర్ పెద్ద రాంబాబు,సెక్రటరీ గౌతమి,మల్లెల అజయ్, మాజీ సర్పంచ్ తాళ్ళ నాగయ్య, లంజపల్లి బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పీ.జి విద్యార్థులకు 12బంగారు పతకాలు



ఖమ్మం , జూన్ 13 ( వాయిస్ టుడే ) జూలై మొదటి వారంలో జరగనున్న కాకతీయ విశ్వవిద్యాలయం 23వ స్నాతకోత్సవం సందర్భంగా అందజేయనున్న వివిధ పీ.జి విభాగాల బంగారు పతకాలను ఖమ్మం ఎస్.ఆర్.బి.జి.ఎన్ ఆర్ కళాశాల విద్యార్థులు 12 సాధించినట్లు కె.యు.అధికారులు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా తెలిపారు.2016 వార్షిక విద్యా సంవత్సరానికి ఎం.ఏ.ఎకనామిక్స్ లో కె.కొండలరావు 3, 2017కు ఎం.ఏ తెలుగు విభాగం లో వై.శ్రీనివాసరావు 1, 2018 కు ఎంఎస్ సి కెమిస్ట్రీ లో నిమ్మల హారతి 3, ఎం.ఎస్.సి జువాలజీ విభాగం లో దోసపాటి లక్ష్మి పావని 1, 2019 కు ఎం.ఎస్.సి కెమిస్ట్రీ విభాగంలో శెట్టి సంధ్య 3 పతకాలు,2020 లో ఎం.ఎస్.ఎసి జువాలజీ విభాగం లో నాగటి సుప్రియ 1 బంగారు పతకాన్ని సాధించారని తెలిపారు.ఈ సందర్భంగా వారిని కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నాడు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ.ఎల్.ఎన్ శాస్త్రి,ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.రమాసత్యవతి, అకడమిక్ కోఆర్డినేటర్ డా.జి.వీరన్న,పీ.జి కోఆర్డినేటర్ డా.డి.శ్రీనివాస్, వివిధ విభాగాల పీ.జి విభాగాధిపతులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



## భూ సమస్యలు పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు

### తహశీల్దార్ సునీతా - డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ

ముదిగొండ మండలం జూన్ 13 వాయిస్ టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకురావడంతో ముదిగొండ మండలంలో అన్ని గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు తహసీల్దార్ సునీతా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అదే విధంగా ప్రతిరోజు నిర్వహిస్తున్న క్రమంలో భాగంగా శుక్రవారం ముదిగొండ మండల పరిధిలోని వల్లభి, ముత్తారం గ్రామాలలో ముదిగొండ తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వల్లభి రెవిన్యూ సదస్సులో తహశీల్దార్ సునీతా ఎలిజబెత్,డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీ మాట్లాడుతూ...అన్ని గ్రామాలలో రైతులకు భూభారతి పై అవగాహన కల్పించడం కొరకు ప్రతిరోజు గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులో రైతులకు భూ సమస్యలు ఉంటే నేరుగా మా దృష్టికి తీసుకొస్తే సమస్యకు పరిష్కారం చూపుతామని తహశీల్దార్ కార్యాలయంలో భూ భారతి కి సంబంధించిన దరఖాస్తులు హెల్ప్ డెస్క్ లో కూడా ఇవ్వవచ్చు అని తెలిపారు అనంతరం వల్లభి 242,వనం వారి కిష్టాపురం,ముత్తారం 65 మొత్తం 307 రెవిన్యూ దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా,జూనియర్ అసిస్టెంట్లు జాన్ పాషా, రమాదేవి, రఫీ, అబ్బాస్,జ్యోతి రవీంద్ర, నాగుల్ మీరా,ఆపరేటర్ ప్రవీణ్ రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కమిషన్ చైర్మెన్‌ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు



ఇల్లందకుంట జూన్ 13 (వాయిస్ టుడే): శుక్రవారం రోజు హైదరాబాదులో తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద ని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానం చేసి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం యొక్క చిత్రపటం, లడ్డు మరియు స్వామివారి ముత్యాల తలంబ్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మహిళా కమిషన్ చైర్మన్ ని ఒకసారి దేవస్థాన%శ్రీ% దర్శనం కోసం రావాల్సిందిగా కోరడం జరిగింది అని ఈ కార్యక్రమంలో ధర్మకర్త గోడిశాల పరమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, MD లాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సమన్వయంతో పనిచేయాలి : ఐటిడిఏ పిఓ రాహుల్

భద్రాచలం, జూన్ 13 (వాయిస్ టు డే ): ఏజెన్సీ ఆదివాసి మారుమూల గిరిజన గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు సిబ్బంది తో సమన్వయం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. వైద్యులు, సిబ్బంది పరస్పర సహకారం తోనే రోగులకు మెరుగైన వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందుతాయని ఆయన పేర్కొన్నారు.

శుక్రవారం ఏజెన్సీ ఏరియా లోని 29 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్ల తో పిఓ రాహుల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు వహించేలా మీ యొక్క సిబ్బందిని అప్రమత్తం చేసి ఇంటింటికి తిరిగి గిరిజనులకు అవగాహన కల్పించాలని, గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అందుకు ఆశా వర్కర్, ఏఎన్ఎం సమన్వయం తో గర్భిణీలకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి పీహెచ్సీలలోనే నార్మల్ డెలివరీ అయ్యేవిధంగా చూడాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు మాత్రం ఎవరిని పంపకూడదని, అందుకు డాక్టర్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, ప్రతీది రిజిస్టర్ లలో నమోదు చేసి పీహెచ్ ఇలలో ఉన్న బోర్డుపై నోట్ చేయాలని, ఇప్పుడు వచ్చే మూడు నెలలు పిహెచ్సి లలో పనిచేసే డాక్టర్లు సిబ్బంది అందరూ 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, పీహెచ్ఈ లలో సరిపడా అన్ని రోగాలకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, మారుమూల ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలని, గర్భిణీ స్త్రీలను స్కానింగ్ కొరకు తీసుకువచ్చే ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు సంబంధిత మెడికల్ ఆఫీసర్ అనుమతితో ఏరియా ఆసుపత్రికి తీసుకొని వచ్చేముందు ఆర్ఎంఓని కానీ, ఆసుపత్రి పర్యవేక్షకుడి అనుమతి తీసుకొని వచ్చి దగ్గర ఉండి స్కానింగ్ చేయించుకొని తీసుకొని వెళ్లాలని, వర్షాకాలంలో ఎక్కువ శాతం చర్ల, దుమ్ముగూడెం, సింగరేణి, కారేపల్లి మండలాలలో దోమల ప్రభావం వలన సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉందని, అందుకు సంబంధిత ఏఎన్ఎంలు, సూపర్ వైజర్లు, ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ వారి సహకారం తీసుకొని ఇంటింటికి తిరిగి శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని దోమల మందు పిచికారి చేయాలని, గ్రామాలలో కానీ, డ్రైనేజీలలో నీరు నిలువ లేకుండా శుభ్రం చేయించాలని, గ్రామపంచాయతీ సిబ్బంది సహకరించకపోతే సంబంధిత ఎంపీడీవోలకు మరియు డిప్యూటీ డీఎంహెచ్ఓకు తెలియజేయాలని అన్నారు. పీహెచ్సీ పరిధిలోని గ్రామాలలో డెంగ్యూ జ్వరముతో బాధపడుతున్న రోగుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా గ్రామంలో డెంగ్యూ నిర్ధారణ కేసులు నమోదైతే ఆ గ్రామంలో పూర్తిస్థాయిలో శానిటేషన్ చేయాలని,




రోగులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగినన్ని మందులు అందజేయాలని, అవసరమైతే ఆ గ్రామంలో ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులు నిర్వహించి అందరికీ రక్త పరీక్షలు చేసి డెంగ్యూ వ్యాధి నిర్ధారణ అయితే ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. డెలివరీ కోసం ఏరియా ఆసుపత్రికి వచ్చే మహిళల పట్ల ఏరియా ఆసుపత్రి సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకొని వారికి ప్రత్యేక వసతి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చైతన్య, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, డాక్టర్లు జయలక్ష్మి, మధువరన్, పుల్లారెడ్డి, తేజశ్రీ పాల్గొన్నారు.మారుమూల గిరిజన గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు సిబ్బంది తో సమన్వయం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. వైద్యులు, సిబ్బంది పరస్పర సహకారం తోనే రోగులకు మెరుగైన వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందుతాయని ఆయన పేర్కొన్నారు.

శుక్రవారం ఏజెన్సీ ఏరియా లోని 29 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్ల తో పిఓ రాహుల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు వహించేలా మీ యొక్క సిబ్బందిని అప్రమత్తం చేసి ఇంటింటికి తిరిగి గిరిజనులకు అవగాహన కల్పించాలని, గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అందుకు ఆశా వర్కర్, ఏఎన్ఎం కోఆర్డినేషన్తో గర్భిణీలకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి పీహెచ్సీలలోనే నార్మల్ డెలివరీ అయ్యేవిధంగా చూడాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు మాత్రం ఎవరిని పంపకూడదని, అందుకు డాక్టర్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, ప్రతీది రిజిస్టర్ లలో నమోదు చేసి పీహెచ్ ఇలలో ఉన్న బోర్డుపై నోట్ చేయాలని, ఇప్పుడు వచ్చే మూడు నెలలు పిహెచ్సి లలో పనిచేసే డాక్టర్లు సిబ్బంది అందరూ 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, పీహెచ్ఈ లలో సరిపడా అన్ని రోగాలకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, మారుమూల ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలని, గర్భిణీ స్త్రీలను స్కానింగ్ కొరకు తీసుకువచ్చే ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు సంబంధిత మెడికల్ ఆఫీసర్ అనుమతితో ఏరియా ఆసుపత్రికి తీసుకొని వచ్చేముందు ఆర్ఎంఓని కానీ, ఆసుపత్రి పర్యవేక్షకుడి అనుమతి తీసుకొని వచ్చి దగ్గర ఉండి స్కానింగ్ చేయించుకొని తీసుకొని వెళ్లాలని, వర్షాకాలంలో ఎక్కువ శాతం చర్ల,దుమ్ముగూడెం, సింగరేణి, కారేపల్లి మండలాలలో దోమల ప్రభావం వలన సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉందని, అందుకు సంబంధిత ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ వారి సహకారం తీసుకొని ఇంటింటికి తిరిగి శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని దోమల మందు పిచికారి చేయాలని, గ్రామాలలో కానీ, డ్రైనేజీలలో నీరు నిలువ లేకుండా శుభ్రం చేయించాలని, గ్రామపంచాయతీ సిబ్బంది సహకరించకపోతే సంబంధిత ఎంపీడీవోలకు మరియు డిప్యూటీ డీఎంహెచ్ఓకు తెలియజేయాలని అన్నారు. పీహెచ్సీ పరిధిలోని గ్రామాలలో డెంగ్యూ జ్వరముతో బాధపడుతున్న రోగుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా గ్రామంలో డెంగ్యూ నిర్ధారణ కేసులు నమోదైతే ఆ గ్రామంలో పూర్తిస్థాయిలో శానిటేషన్ చేయాలని, రోగులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగినన్ని మందులు అందజేయాలని, అవసరమైతే ఆ గ్రామంలో ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులు నిర్వహించి అందరికీ రక్త పరీక్షలు చేసి డెంగ్యూ వ్యాధి నిర్ధారణ అయితే ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. డెలివరీ కోసం ఏరియా ఆసుపత్రికి వచ్చే మహిళల పట్ల ఏరియా ఆసుపత్రి సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకొని వారికి ప్రత్యేక వసతి సౌకర్యాలు కల్పించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చైతన్య, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, డాక్టర్లు జయలక్ష్మి, మధువరన్, పుల్లారెడ్డి, తేజశ్రీ పాల్గొన్నారు.



## సామూహిక అక్షరాభ్యాసం

హుజూర్ నగర్ జూన్ 13 ( వాయిస్ టుడే ప్రతినిధి) హుజూర్ నగర్ పట్టణంలోని ఎంపీపి ఎస్ ముత్యాల వీధి స్కూల్ నందు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎం ఈ ఓ సైదా నాయక్ పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించినారు ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రామ తారక టీచర్స్ కళావతి షర్మిల స్వర్ణలత సిఆర్పి బ్రహ్మం అంగన్వాడీ టీచర్స్ ఇట్టిమల్ల రేణుక ఆకుల రజని మీసాల నాగమణి మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## టిపిసిసి ప్రధాన కార్యదర్శులను సన్మానించిన పోదెం వీరయ్య

భద్రాచలం, జూన్ 13 (వాయిస్ టు డే ). ఇటీవల టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన నేతలను మాజీ ఎంఎల్ఏ పొదెం వీరయ్య ఘనంగా సన్మానించారు. శుక్రవారం భద్రాచలం లో తన క్యాంపు కార్యాలయం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా ఇటీవల ఏఐసిసి ద్వారా నియమితులైన ముగ్గురిని వీరయ్య సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ ప్రాంతం నుండి ముగ్గురి నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గా నియమితులు కావడం అభినందనీయమని అన్నారు. నల్లపు దుర్గాప్రసాద్, మోతుకురి ధర్మారావు, నాగ సీతారాములు ప్రధాన కార్యదర్శులు గా నియమితులయ్యారు. వారిని స్థానిక కాంగ్రెస్ శ్రేణులు సమక్షం లో వీరయ్య ఘనంగా సన్మానించారు. ముగ్గురికి ఆయన అభినందనలు తెలిపారు. కొత్త బాధ్యతలలో నాయకులు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని ఆయన కోరారు. పార్టీని మరింత బలోపేతం చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన హుజూర్ నగర్ బి ఆర్ ఎస్ నాయకులు



హుజూర్ నగర్ జూన్ 13 ( వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ అడ్డరోడ్డు సెంటర్ నందు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ముల్కపల్లి రాంబాబు ఆధ్వర్యంలో సూర్యాపేట బిఆర్ఎస్ ,పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు మాట్లాడుతూ మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి ప్రోత్సాహం తో, ఉద్యమ నేత కెసిఆర్ ఆశీర్వాదం తో ఒక బిసి నాయకుడు రాజ్య సభ ఎంపీ గా పూర్తి కాలం పనిచేసి తరువాత జిల్లా అధ్యక్షులు గా కూడా కొనసాగడం బడుగుల లింగయ్య యాదవ్ కష్టానికి ప్రతిఫలం అని రాబోవు రోజులలో బి ఆర్ ఎస్ పార్టీ తిరిగి అధికారం లోకి రావడం ఖాయం అని ఈ రేవంత్ ప్రభుత్వం 420 హామీలను ఇచ్చి నేరవేర్చలేక ఛతికిలా పడిపోయింది అని ఎప్పుడు ఎలక్షన్ వచ్చిన అధికారం లోకి వచ్చేది మాత్రం బి ఆర్ ఎస్ పార్టీ నే అని, స్థానిక సంస్థ ఎలక్షన్ లో ఓడిపోతామనే భయం తోనే ఈ రేవంత్ ప్రభుత్వం ఎలక్షన్ నిర్వహిచలేక పోతుంది అని ఎప్పుడు ఎలక్షన్ వచ్చిన గెలిచేది మాత్రం బి ఆర్ఎస్ పార్టీ నే అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మలి దశ తెలంగాణ ఉద్యమ నాయకులు, న్యాయవాది నగేష్ రాథోడ్, టి ఆర్ ఎస్ కే వి నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, మాజీ సర్పంచ్ బాణావత్ వెంకటేశ్వర్లు,యూత్ నాయకులు శీలం వెంకీ, కర్నె నాగరాజు, వెంకీ,గోబ్బి రాము, మెరిగా సాయి, హన్ను బాయ్, నాగరాజు యాదవ్, కాస్తల రామకృష్ణ, వెంకటేశ్వరావు,నర్సింహా రావు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో మరో ఆర్టీసీ డిపో

వరంగల్, జూన్ 13, (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రజా రవాణాను మెరుగుపరచడం, మారుమూల ప్రాంతాలకు కూడా అనుసంధానాన్ని కల్పించడం, ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని అందించడం లక్ష్యంగా పలు చర్యలు చేపడుతోంది. ఈ దిశగా కొత్త బస్సుల కొనుగోలు, బస్సు డిపోల ఏర్పాటు, బస్ స్టేషన్ల ఆధునీకరణ, అలాగే సిబ్బంది నియామకాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందిపాతబడిన బస్సుల స్థానంలో ఆధునిక సాంకేతికతతో కూడిన, పర్యావరణ హితమైన బస్సులను ప్రవేశపెడుతున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఎయిర్ కండిషన్డ్ బస్సులు, స్లీపర్ బస్సులు, విద్యుత్ బస్సులను కూడా అందుబాటులోకి తెస్తున్నారు. ఇది ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాన్ని అందిస్తూనే.. కాలుష్య నియంత్రణకు కూడా దోహదపడుతుంది. ప్రజారవాణాను మరింత విస్తృతం చేయడానికి ప్రభుత్వం కొత్త బస్సు డిపోలను ఏర్పాటు చేస్తోంది. తాజాగా ములుగు జిల్లా ఏటూరునాగారంలో 99వ ఆర్టీసీ డిపోకు నేడు శంకుస్థాపన చేశారు. రూ.4.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ డిపో ద్వారా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లోని ఏటూరునాగారం ప్రజలకు రవాణా కష్టాలను తీర్చనున్నారు. ఈ మేరకు రవాణాశాఖ మంత్రి పొన్నం ట్విట్టర్ వేదికగా వివరాలు వెల్లడించారు.ములుగు జిల్లాలో ఆర్టీసీ బస్సు డిపోకు శంకుస్థాపన సందర్భంగా ములుగు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు. ఈ బస్సు డిపో ద్వారా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లోని ఏటూరు నాగారంలో బస్సు డిపో నెలకొల్పడంతో అక్కడి ప్రజల రవాణా కష్టాలు తీరనున్నాయి.




## ఇల్లందకుంట ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

ఇల్లందకుంట జూన్ 13 (వాయిస్ టుడే): మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇల్లందకుంటలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని మండల విద్యాధికారి కె రాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒకటో తరగతిలో నమోదైన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మండల విద్యాధికారి కె రాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు ఉచిత యూనిఫామ్స్ అందించడం జరుగుతుందని, కావున గ్రామములోని తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే గోపి, ఉపాధ్యాయులు బీ వరలక్ష్మి ,ఎస్ సంపత్, జే వీరస్వామి ,సతీష్, పాఠశాల విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొన్నారు.



## కరీంనగర్-తిరుపతి ట్రైన్‌కు కృషి చేసిన మంత్రి పొన్నంకు ధన్యవాదాలు తెలియజేసిన ప్రణవ్ బాబు

హుజురాబాద్ జూన్ 13 (వాయిస్ టుడే): జమ్మికుంట ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సుదూర ప్రాంతాలకు వెళ్ళే క్రమంలో ప్రజల సౌకర్యార్థం కరీంనగర్ నుండి తిరుపతికి వెళ్ళే ట్రైన్ సదుపాయాన్ని వారానికి రెండు సార్లు నడిపేలా అనేక మార్లు కేంద్రానికి విజ్ఞాపన చేసి,కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు,కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవి,స్థానిక ఎంపీ బండి సంజయ్ కు హుజురాబాద్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. గతంలో ఎంపీగా ఉన్న సమయంలో పొన్నం జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేశారని,కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జమ్మికుంట రైల్వే స్టేషన్ ను మోడల్ రైల్వే స్టేషన్ గా మార్చి ఆధునీకరణ చేశారని అన్నారు.ప్రస్తుతం ఎంపీగా ఉన్న బండి సంజయ్ రైల్వే స్టేషన్ ల అభివృద్ధికి తగిన నిధులు తీసుకురావాలని మరిన్ని ట్రైన్ సర్వీసులు జమ్మికుంట లో ఆగేలా చూడాలని,అలాగే నిత్యం ట్రాఫిక్ తో ఇబ్బంది పడుతున్న ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నీ త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.



## బడిపిల్లలకు అక్షరాభ్యాసం - మండల విద్యాధికారి హేమలత

జమ్మికుంట జూన్ 13 (వాయిస్ టుడే): శుక్రవారం రోజు అక్షరాభ్యాసం కార్యక్రమం లో భాగంగా బాలుర, బాలికల పాఠశాల జమ్మికుంట లో మండల విద్యాధికారి మంతెన హేమలత ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం సతీష్, బాలికల ప్రైమరీ స్కూలు ప్రధానోపాధ్యాయురాలు విజయ, సరిత మరియు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేణుక శివకుమార్ గౌడ్ ,ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ పిల్లలు హాజరు అయ్యారు. పిల్లలకు అక్షరాభ్యాసం అట్టహాసంగా జరిగినది, విద్యార్థులకు ఈరోజు చాలా ముఖ్యమైన రోజని, పిల్లల భవిష్యత్తు ఈరోజు నుండి మొదలవుతోందనీ, తల్లి తండ్రులు శ్రద్ధ వహించాలని మండల విద్యాధికారి హేమలత ఈ సందర్భంగా మాట్లాడారు.

## అనుమతులు లేకుండా సింగరేణి స్థలంలో వ్యాపారం చేయడం నేరం

### సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 13: కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని రైతు బజార్ ఏరియాలో సింగరేణి స్థలంలో అనుమతి లేకుండా వ్యాపారస్తులు కూరగాయల దుకాణాల కోసం అక్రమంగా ఎటువంటి అనుమతులు తీసుకోకుండా పనులు మొదలుపెట్టే ప్రదేశంలో "ఈ స్థలము సింగరేణిది" అనే బోర్డు పెట్టడానికి ఎస్టేట్ సెక్యూరిటీ సిబ్బంధి వెళ్లగా వ్యాపారస్తులు ఈరోజు స్థానిక ఎమ్మెల్యే తో మాట్లాడతామని, వ్యాపారస్తుల నాయకులు నగేష్ మాకు "రెండు రోజులు సమయం ఇవ్వాలని" కోరినారు, రెండు రోజుల్లో సరియైన పత్రాలు చూయించని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎస్%డ%పిసి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ జూనియర్ ఇన్స్పెక్టర్ నారాయణరెడ్డి,జమేదర్స్ సిబ్బంది ఎస్టేట్ ఆఫీసర్ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

